www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు: 8 వెల : రూ.5.00




published from : Karimnagar, circulated to : Hyderabad, Karim nagar, Warangal, Khammam, Nalgonda, Mahabub nagar | హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 118 | మంగళవారం | 08.10.2024

## బీఆర్ఎస్ హయాంలో 171 చెరువులు కబ్జా

హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స
కొన్నేళ్లుగా చెరువులు మాయం అవతున్నయ్
శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా
చెరువుల ఆక్రమణలు గుర్తిస్తున్నం
చెరువులను భవిష్యత్ తరాలకు అందించాలి
2014కు ముందు ఎన్ని ఉన్నాయి..
ఇప్పుడెన్ని ఉన్నాయి
హైడ్రాను తీసుకొచ్చింది సీఎం
కోసమో, మంత్రుల కోసమో కాదు
ఆక్రమణకు గురైన చెరువులపై డిప్యూటీ సీఎం
భట్టి విక్రమార్క పవర్‌పాయింట్ ప్రజెంటేషన్


02

# వరద సాయం ₹11 వేల కోట్లు కావాలి

కేంద్ర మంత్రి అమిత్ షాను
కోరిన సీఎం రేవంత్
విభజన చట్టం పెండింగ్
అంశాలపై డిస్కషన్
మూసీ ప్రక్షాళనకు నిధుల
కేటాయింపుపై చర్చ
ఆ మూడు జిల్లాలను
తిరిగి చేర్చాలన్న సీఎం
అధికారుల సంఖ్యను
పెంచాలని రిక్వెస్ట్
కేంద్రమంత్రి మనోహర్
లాల్‌నూ కలిసిన
రేవంత్ రెడ్డి
మెట్రో సెకండ్ ఫేజ్‌కు
మద్దతివ్వాలని వినతి
ఢిల్లీలో వరుస భేటీలతో
బిజీబిజీగా ముఖ్యమంత్రి



**న్యూఢిల్లీ:**

సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో సోమవారం భేటీ అయ్యారు. హైదరాబాద్ సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్‌ను అమృత్ 2.0లో చేర్చాలని కేంద్రాన్ని సీఎం కోరారు. దేశంలో తీవ్రవాద నిరోధంపై అన్ని

మిగతా 2లో..



## త్వరలో టీడీపీలోకి

- తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తా
- మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి క్లారిటీ
- జూబ్లీహిల్స్ నివాసంలో చంద్రబాబుతో భేటీ

**ప్రజానావ, ఖైరతాబాద్:**

తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఆ పార్టీ అధినేత చంద్రబాబును కలిశామని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి క్లారిటీ ఇచ్చారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో చంద్రబాబును కలిశారు. మల్లారెడ్డి మనుమరాలు శ్రేయరెడ్డి పెళ్లికి రావాలని చంద్రబాబును ఆహ్వానించారు.

మిగతా 2లో..

## మీకు అండగా మేమున్నాం

మాల్దీవులకు ప్రధాని మోదీ భరోసా
ప్రధాని మోదీతో మాల్దీవుల అధ్యక్షుడు
మొహమ్మద్ ముయిజ్జు భేటీ
మాల్దీవుల ప్రజల ప్రాధాన్యాలకు మేం
ఎంతో విలువిస్తామన్న ప్రధాని
భారత్‌తో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం
కోసం ఎదురుచూస్తున్నాం
తమ టూరిజం మార్కెట్‌కు భారత్
అతిపెద్ద సోర్స్: ముయిజ్జు


02


02

## త్వరలో హైడ్రా ప్రత్యేక యాప్

- నేరుగా అందులో ఫిర్యాదు చేయవచ్చు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్
- భూములు ఆక్రమణకు గురైతే క్షణాల్లో తెలుసుకునే వీలు
- బాధితులు ఆఫీసులకు రాకుండా కంప్లైంట్ చేసే చాన్స్

## చట్టసభలపై కేసీఆర్‌కు గౌరవం లేదు

మూడుసార్లు అసెంబ్లీ ఒక్కసారి కూడా రాలేదు
నల్గొండకు జీవనాడిలాంటి ఎస్ఎల్బీసీని నిర్లక్ష్యం చేసిండు
మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం



**ప్రజానావ,హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్ర ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు చట్టసభలు, వ్యవస్థల మీద ఏమాత్రం గౌరవడం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడుసార్లు అసెంబ్లీ పెట్టిన ప్రతిపక్ష హోదాలో కేసీఆర్ ఒక్కసారి కూడా అసెంబ్లీకి రాలేదని గుర్తు చేశారు.

మిగతా 2లో..


02

## సచివాలయాన్ని కూల్చేస్తారా?

- నెక్లెస్ రోడ్డు కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంది
- పరిపాలన భవనాలు ఉన్నప్పుడు.. పేదల ఇండ్లుంటే ఇబ్బందా?
- ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ
- అభివృద్ధికి మద్దతు ఇస్తాం కానీ పేదలను ఇబ్బందులు పెట్టొద్దు
- మహారాష్ట్ర, కాశ్మీర్, హర్యానాలో బీజేపీ ఓటమి ఖాయం



## రుణమాఫీ మోదీకి కనిపించట్లేదా?

ప్రధాని వ్యాఖ్యలు సరికాదు: మంత్రి తుమ్మల
ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే నిరసన సెగ మాకు తాకేది
2 లక్షల పైబడి రుణం ఉన్న వాళ్లపై సమీక్ష నిర్వహిస్తాం
రైతులు ఆందోళన వద్దు.. అందరికీ రుణమాఫీ చేస్తాం
గ్రూప్-4 ఫైనల్ రిజల్ట్ త్వరగా ప్రకటించాలి
టీజీపీఎస్సీ చైర్మన్‌ను మంత్రి ఫోన్

02


02

## నేడు నాంపల్లి కోర్టుకు నాగార్జున

- మంత్రి కొండ సురేఖపై పరువునష్టం పిటిషన్ పై విచారించిన కోర్టు
- నాగార్జున వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని ఆదేశం
- నేటికి విచారణ వాయిదా

## గల్ఫ్ వర్కర్స్‌కు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా

గైడ్ లైన్స్ విడుదల చేసిన ప్రభుత్వం
అర్హుల ఎంపిక కోసం విధివిధానాలు ఖరారు
2023 డిసెంబర్ 7 తర్వాత మృతి చెందిన కుటుంబాలకు వర్తింపు
ఆరు నెలల లోపు అప్లై చేసుకునే వెసులుబాటు

**ప్రజానావ, హైదరాబాద్:**

రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం చర్యలు చేపట్టింది. వారికి రూ. 5 లక్షల పరిహారం ప్రకటిస్తూ ప్రభుత్వం గైడ్ లైన్స్‌ను సోమవారం విడుదల చేసింది. జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి అనారోగ్యం, ఇతర సమస్యలతో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వనుంది. బహ్రేయిన్, కువైట్, ఇరాక్, ఒమన్, ఖతార్, సౌది

మిగతా 2లో..



## త్వరలోనే మరో 11 వేల టీచర్ పోస్టులు

- నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం మా లక్ష్యం
- మంత్రి కొండా సురేఖ
- బీఆర్ఎస్ రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసింది
- కాంగ్రెస్‌పై బురద చల్లడమే వారి పని అంటూ ఫైర్


02

# వరద సాయం ₹11 వేల కోట్లు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాల ముఖ్యమంత్రులతో నిర్వహించిన సమావేశం అనంతరం.. అమిత్ షాతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో గత నెల ఫస్ట్ వీక్‌లో కురిసిన భారీ వర్షాలు, వచ్చిన వరదలతో జరిగిన నష్టం రూ. 11,713.49 మేర ఉన్నదని, సత్వరమే ఈ మేరకు నిధుల్ని కేటాయించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేశారు. నాలుగున్నర లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, లక్షల సంఖ్యల పశువులు, మేకలు చనిపోయాయని తెలిపారు. రోడ్లు, కల్వర్టులు, కాల్వలు దెబ్బతినడంతో తక్షణ రిపేర్ పనులు చేశామని, ఇంకా చేయాల్సి ఉన్నదన్నారు. తక్షణ సాయంగా రూ. 5,438 కోట్లను ఇవ్వాల్సిందిగా గత నెల సెకండ్ వీక్‌లో లేఖ రాశామని గుర్తుచేశారు. ఇప్పుడైనా నిధులను విడుదల చేస్తే పనులను పూర్తి చేస్తామని వివరించారు.

**రాష్ట్ర పునర్విభజన సమస్యలు పరిష్కరించండి..**

పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర పునర్విభజన సమస్యల పరిష్కారానికి సహకరించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. చట్టంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లోని (53, 68, 71 సెక్షన్లు) ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల పంపిణీ, షెడ్యూల్ పదిలోని సంస్థల వివాదం (75 సెక్షన్) సామరస్యపూర్వక పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పునర్విభజన చట్టంలో ఎక్కడా పేర్కొనని ఆస్తులు, సంస్థలను ఆంధ్రప్రదేశ్ క్లెయిమ్ చేసుకుంటున్నందున, వాటిలో తెలంగాణకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులను తాము వెంటనే చేపట్టామని వివరించారు. రాష్ట్రంలో పంట, ఇతర నష్టాలపై కేంద్ర బృందం పర్యటించి మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.11,713 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు సెప్టెంబరు 30న నివేదిక సమర్పించిందని సీఎం తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు పునరుద్ధరణ, మరమ్మతుల పనులకు ఎంతమాత్రం సరిపోవన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అదనంగా 29 అదనపు ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్ర పునర్విభజన సమయంలో తెలంగాణకు కేవలం 76 మంది ఐపీఎస్ అధికారులను మాత్రమే కేటాయించారని తెలిపారు.

**మెట్రో రైలు రెండో దశకు మద్దతు..**

హైదరాబాద్ సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్‌ను (సీఎస్ఎంపీ) అమృత్ 2.0లో చేర్చాలని లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా చేపట్టాలని కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. చారిత్రక హైదరాబాద్ నగరంలో పురాతన మురుగుశుద్ధి వ్యవస్థనే ఉందని, అది ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా లేదని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. హైదరాబాద్ సమీప పురపాలక సంఘాల్లోనూ సరైన మురుగు నీటి పారుదల వ్యవస్థ లేదని కేంద్ర మంత్రి దృష్టికి ఆయన తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో ప్రజల జీవన ప్రమాణాలు ప్రపంచ స్థాయి నగరంలో మాదిరి ఉండాలంటే నగరంతో పాటు సమీప మున్సిపాలిటీల్లో 100 శాతం ద్రవ వ్యర్థాల శుద్ధి చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌తో పాటు సమీప 27 పురపాలక సంఘాలతో కలుపుకొని కలిపి 7,444 కి.మీ.మేర రూ.17,212.69 కోట్లతో సీఎస్ఎంపీకి డీపీఆర్ రూపొందించినట్లు ఖట్టర్‌కు సీఎం తెలిపారు. ముఖ్యమంత్రి వెంట నల్గొండ, భువనగిరి, పెద్దపల్లి ఎంపీలు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జి.వంశీకృష్ణ, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఉన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో 171 చెరువులు కబ్జా

- హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్ కొన్నేళ్లుగా చెరువులు మాయం అవతున్నయ్
- శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా చెరువుల ఆక్రమణలు గుర్తిస్తున్నం
- చెరువులను భవిష్యత్ తరాలకు అందించాలి
- 2014కు ముందు ఎన్ని ఉన్నాయి.. ఇప్పుడెన్ని ఉన్నాయి
- హైడ్రాను తీసుకొచ్చింది సీఎం కోసమో, మంత్రుల కోసమో కాదు
- ఆక్రమణకు గురైన చెరువులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

**ప్రజానావ, హైదరాబాద్:**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై అపోహలు సృష్టిస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసహనం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ.. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే తప్ప.. తమకు ఎలాంటి వ్యక్తిగత అజెండా లేదన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. 2014 నుంచి 2023 మధ్య కాలంలో హైదరాబాద్, చుట్టు పక్క ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన చెరువుల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులతో కలిసి భట్టి వివరించారు. 'ఇది ప్రజా ప్రభుత్వం.. పారదర్శకమైన ప్రభుత్వం. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని చెరువులు ప్రజల ఆస్తి. హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్. ఇవి హైదరాబాద్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. నగరంలో గత కొన్నేళ్లుగా చెరువులు మాయం అవుతున్నాయి. గత బీఆర్ఎస్ హయాంలో మొత్తం 171 చెరువులు కబ్జాకు గురయ్యాయి. మూసీని ఆధునికీకరించాలని గతంలో చాలా ప్రయత్నాలు జరిగాయి. శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా చెరువుల ఆక్రమణలను గుర్తిస్తున్నాం. రాష్ట్ర విభజన జరిగే నాటికి ఎన్ని చెరువులు ఉన్నాయి.. ఇప్పుడెన్ని ఉన్నాయి అనే వివరాలు సేకరిస్తున్నాం. హైడ్రాను తీసుకొచ్చింది సీఎం కోసమో, మంత్రుల కోసమో కాదు కదా. చెరువులు అన్యాక్రాంతం కాకుండా కొత్త నిబంధనలు తెచ్చుకున్నాం. చెరువులను భవిష్యత్ తరాలకు అందించాలి' అని భట్టి వివరించారు.

**కూలగొట్టిన ఇళ్ల కంటే మెరుగైనవి ఇస్తున్నాం..**

'ఇప్పటికైనా చెరువుల ఆక్రమణ ఆపాలి. మూసీలో మంచినీళ్లు లేకుండా డ్రైనేజీగా మార్చేశాం. గతంలో ఇతర దేశాల్లోనూ నదులు డ్రైనేజీల్లా ఉండేవి.. వాళ్లు మార్చుకున్నారు. ఇతర దేశాలు నదులను ఆస్తులుగా మార్చుకున్నాయి. మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని ప్రతిపక్షాలు అంటున్నాయి. టెండర్లే పిలవకుండా రూ.లక్షన్నర కోట్లు అవుతుందని ఎలా చెబుతారు? మూసీ సుందరీకరణ అంశంపై ప్రతిపక్షాలు తమ ఆలోచనలు మాకు తెలియజేయాలి. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎవరికీ ఇబ్బంది కలిగించం. ఇళ్లను తొలగించిన బాధితులకు వేరేచోట ఇళ్లు ఇస్తున్నాం. కూలగొట్టిన ఇళ్ల కంటే మెరుగైన ఇళ్లను ఇస్తున్నాం. ప్రజలకు మేలు జరగకూడదనేదే ప్రతిపక్షాల అజెండా.

## నేడు నాంపల్లి కోర్టుకు నాగార్జున

- మంత్రి కొండా సురేఖపై పరువునష్టం పిటిషన్ పై విచారించిన కోర్టు
- నాగార్జున వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని ఆదేశం
- నేటికి విచారణ వాయిదా

**ప్రజా నావ,హైదరాబాద్:**

సినీ నటుడు నాగార్జున నేడు నాంపల్లి కోర్టుకు హాజరుకానున్నారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు నాగార్జున వేసిన క్రిమినల్ పరువునష్టం దావాపై సోమవారం నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. నాగార్జున తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ అంశంలో మంగళవారం నాగార్జున వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని కోర్టు పేర్కొంది. నాగార్జునతో పాటు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేయాలని ఆయన తరఫు న్యాయవాది కోర్టును కోరారు. తదుపరి విచారణను కోర్టు నేటికి వాయిదా వేసింది. 'మా కుటుంబంపై మంత్రి సురేఖ రాజకీయ దురుద్దేశంతో నిరాధార వ్యాఖ్యలు చేశారు. వాటివల్ల మా కుటుంబంపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయి. నిజానిజాలు తెలుసుకోకుండా పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన ఆమెపై చర్యలు తీసుకోవాలి' అని నాగార్జున గత గురువారం నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేసిన విషయం తెలిసిందే. కాగా, సమంత నాగచైతన్య విడాకుల విషయంలో మంత్రి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి.ఈ వ్యవహారంలో టాలీవుడ్ అంతా నాగార్జున కుటుంబానికి మద్దతుగా నిలిచింది. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్ విచారణ సర్వత్రా ఉత్కంఠగా మారింది.

## సచివాలయాన్ని కూల్చేస్తారా?

**ప్రజానావ, హైదరాబాద్:**

హైడ్రా కూల్చివేతలపై ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మరోసారి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కొన్ని ప్రభుత్వ భవనాలను ఎఫ్‌టీఎల్‌లో కట్టారు.. వాటిని కూల్చేస్తారా అని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్డు కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంది తొలగిస్తారా అడిగారు. జీహెచ్ఎంసీ ఆఫీస్, సెక్రటేరియట్, ప్రముఖుల ఘాట్‌లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయి. వాటిని కూడా కూల్చేస్తారా అంటూ ఫైర్ అయ్యారు. ఎవ్వరు అడ్డొచ్చిన మూసీ సుందరీకరణ ఆగదంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం సర్వత్రా చర్చనీయాంశం అయింది. నిజామాబాద్ నగరంలోని ఖిల్లారోడ్‌లో నిర్వహించిన సభలో అసదుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కబ్జాల తొలగింపులో పేదలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాంగ్రెస్ హామీల్లో పేదల సంక్షేమం ఉందని మర్చిపోవద్దని చెప్పారు.

**మోదీ పాలనలో ముస్లింలు చాలా ఇబ్బందులు..**

సెక్రటేరియట్‌తో పాటు బాపు ఘాట్ ఇలా మరెన్నో ప్రముఖ కట్టడాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయన్నారు. రాష్ట్రపరిపాలన విభాగం ఎఫ్‌టీఎల్‌లో ఉన్నప్పుడు లేని ఇబ్బంది పేదల ఇండ్లు ఉంటే ఇబ్బంది ఏమిటని అని ప్రశ్నించారు. అభివృద్ధికి తాము మద్దతు ఇస్తామని, కానీ పేదలు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. ప్రధాని మోదీ పాలనలో ముస్లిం మైనార్టీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు.

# మీకు అండగా మేమున్నాం

- మాల్దీవులకు ప్రధాని మోదీ భరోసా
- ప్రధాని మోదీతో మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు భేటీ
- మాల్దీవుల ప్రజల ప్రాధాన్యాలకు మేం ఎంతో విలువిస్తామన్న ప్రధాని
- భారత్‌తో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కోసం ఎదురుచూస్తున్నాం
- తమ టూరిజం మార్కెట్‌కు భారత్ అతిపెద్ద సోర్స్: ముయిజ్జు

**న్యూఢిల్లీ:**

భారత ప్రధాని నరేంద్రమోదీ, మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు మధ్య సోమవారం ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. భేటీ అనంతరం ఇద్దరు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. ఈసందర్భంగా మాల్దీవులతో భారత్‌కున్న చిరకాల స్నేహం గురించి మోదీ గుర్తు చేశారు. ద్వీప దేశానికి కష్టమొస్తే.. ఆదుకునే విషయంలో ముందుండే తొలి దేశం భారత్ అని పేర్కొన్నారు. దానిని నిర్ధరించేలా కొవిడ్ వ్యాక్సిన్ల సరఫరా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహాయం చేయడం గురించి ప్రస్తావించారు. మాల్దీవుల్లో రూపే కార్డుతో పేమెంట్ సేవలు ప్రారంభించి, తొలి లావాదేవీని మోదీ, ముయిజ్జు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. 'ముందుగా ముయిజ్జు, మాల్దీవుల ప్రతినిధి బృందానికి నా ఆహ్వానం. మన బంధం శతాబ్దాల నాటిది. భారత్.. మాల్దీవులకు అతి దగ్గరి పొరుగు దేశం, సన్నిహిత మిత్ర దేశం. మా నైబర్‌హుడ్ పాలసీ, సాగర్ విజన్‌లో మాల్దీవులది కీలక స్థానం. ఈ దేశం కోసం స్పందించే దేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుంది. ఒక పొరుగు దేశంగా ఎల్లప్పుడూ మా బాధ్యతలు పూర్తిగా నిర్వహించాం. మన సహకారానికి వ్యూహాత్మక దిశానిర్దేశం చేసేలా అడుగులు వేస్తున్నాం. మాల్దీవుల ప్రజల ప్రాధాన్యాలకు మేం ఎంతో విలువిస్తాం. ఈ క్రమంలోనే ట్రెజరీ బిల్లుల విషయంలో ఉపశమనం కల్పించాం. మీ అవసరాలకు అనుగుణంగా.. 400 మిలియన్ల డాలర్ల, 3 వేల కోట్ల రూపాయల కరెన్సీ స్వాప్ అగ్రిమెంట్‌పై సంతకం చేశాం' అని మోదీ వెల్లడించారు. అలాగే ఒక ఎయిర్‌పోర్టు ప్రారంభించామని, 700 హౌసింగ్ యూనిట్స్‌ను నిర్మించి ఇచ్చామని చెప్పారు. పోర్టు నిర్మాణానికి మద్దతు ఇవ్వాలనే ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. అడ్డు, బెంగళూరులో దౌత్య కార్యాలయాల ఏర్పాటుపై ఈ ఇద్దరు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా ముయిజ్జు మాట్లాడుతూ.. తమ దేశంలో పెట్టబడులు పెంచేందుకు భారత్‌తో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు.

# రుణమాఫీ మోదీకి కనిపించట్లేదా?

- ప్రధాని వ్యాఖ్యలు సరికాదు: మంత్రి తుమ్మల
- ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే నిరసన సెగ మాకు తాకేది
- 2 లక్షల పైబడి రుణం ఉన్న వాళ్లపై సమీక్ష నిర్వహిస్తాం
- రైతులు ఆందోళన వద్దు.. అందరికీ రుణమాఫీ చేస్తాం
- గ్రూప్-4 ఫైనల్ రిజల్ట్ త్వరగా ప్రకటించాలి
- టీజీపీఎస్సీ చైర్మన్‌ను మంత్రి ఫోన్

**ప్రజానావ, హైదరాబాద్:**

రైతు రుణమాఫీ ప్రధాని మోదీకి కనిపించడం లేదా అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే నిరసన సెగ తమకు తాకేదని అన్నారు. సోమవారం గాంధీ భవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమంలో భాగంగా ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తల సమస్యలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. రుణమాఫీ ప్రక్రియ ఇంకా ప్రాసెస్‌లో ఉందని అన్నారు. దసరా తర్వాత 2 లక్షల పైబడి రుణం ఉన్న వాళ్లపై సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. పది నెలల కాలంలోనే 25 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేశామన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి ఈ రాష్ట్రాన్ని తీసుకువచ్చింది గత ప్రభుత్వం అని మండిపడ్డారు. అలాంటి పరిస్థితుల్లో కూడా 25 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసామన్నారు. గత ప్రభుత్వం ఇవ్వని రైతుబంధును కూడా ఇచ్చామన్నారు. స్వామినాథన్ కమిషన్ నివేదిక కూడా ఎంఎస్పీ పెంపులో పట్టించుకోలేదు కేంద్రం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ ఇంకా ప్రాసెస్‌లో ఉందని, దసరా తర్వాత 2 లక్షల పైబడి రుణం ఉన్న వాళ్లపై సమీక్ష జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు. రైతులు ఎవరు ఆందోళనలో లేరన్నారు. అధికారంలోకి రావాలనుకునే వాళ్ళు అధికారం పోయిన వాళ్లకే ఆందోళన ఉందన్నారు.

**టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డికి ఫోన్..**

బీఆర్ఎస్, బీజేపీ మీరు చేసిన రైతు వ్యతిరేక చర్యలు మర్చిపోయారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలవి బూటకపు మాటలని మండిపడ్డారు. రుణమాఫీలో బీఆర్ఎస్ వాళ్ళు ప్రపంచాన్ని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖాముఖి కార్యక్రమంలో మంత్రికి అర్జీలు, తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సోమవారం 95 అర్జీలను స్వీకరించారు. భూ సమస్యలు, ఉద్యోగాలు, పెన్షన్స్ ,ఇందిరమ్మ ఇల్లు, పలు సమస్యలపై వినతి పత్రాలు వచ్చాయని మంత్రి తెలిపారు. కొన్ని సమస్యలపై వెంటనే కలెక్టర్లతో మాట్లాడి పరిష్కరిస్తున్నామన్నారు. గాంధీ భవన్‌కి వస్తే తమ సమస్యలు తీరతాయని ప్రజలు వస్తున్నారని మంత్రి అన్నారు. గ్రూప్4 పరీక్ష తుది ప్రక్రియను త్వరలోనే చేపడతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. సోమవారం కొంత మంది అభ్యర్థులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి తమ సమస్యను తెలియజేశారు. మంత్రి తుమ్మల వెంటనే... టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డికి ఫోన్ చేశారు. గ్రూప్4 తుది ఫలితాలను వెంటనే ప్రకటించాలని కోరారు. 2023లో గ్రూప్4 పరీక్ష నిర్వహించగా... ఇటీవల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయింది. ఇంకా నియామక ప్రక్రియ చేపట్టకపోవడంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

# త్వరలో హైడ్రా యాప్

**ప్రజానావ, హైదరాబాద్:**

చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా హైడ్రా చర్యలు తీసుకుంటుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. హైడ్రా త్వరలో ప్రత్యేక యాప్ తీసుకొస్తుందని, అందులో నేరుగా ఫిర్యాదు చేయవచ్చనని తెలిపారు. హైదరాబాద్, జీహెచ్ఎంసీ పరిధిలోని చెరవల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లు గుర్తించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ అధికారులతో ఐపీఎస్ రంగనాథ్ సోమవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించారు. నుంచి జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలో చెరువులు, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా ఉండేందుకు హైడ్రా యాప్ తెస్తామన్నారు. బాధితులు, ప్రజలు ఆఫీసులకు రాకుండా.. హైడ్రా యాప్ ద్వారా ఫిర్యాదులు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. ఆక్రమణలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేలా ప్రభుత్వం హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. ప్రభుత్వ భూములుగానీ, చెరువులు, కుంటల స్థలాలు ఆక్రమణకు గురైతే క్షణాల్లో తెలిసేందుకు యాప్ వ్యవస్థను తెస్తున్నట్లు తెలిపారు. గతంలో ఉన్నట్లుగా నగరంలోని చెరువులకు పూర్వ వైభవం తేవడానికి కృషి చేస్తామన్నారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతతో పాటు అనంతరం వ్యర్థాల తొలగింపు సైతం ఉంటుందన్నారు. మొదటగా ఎర్రకుంట, కూకట్ పల్లి నల్లచెరువలో వ్యర్థాల తొలగింపు చేపట్టాలని నిర్ణయించినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.



## త్వరలో టీడీపీలోకి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తాను తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నానని స్పష్టం చేశారు. ఎన్టీఆర్‌తో తమ రాజకీయ ప్రస్థానం మొదలైందని తెలిపారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది చంద్రబాబేనని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిస్థితి ఎలా ఉందో ప్రజలందరూ చూస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. తెలంగాణలో టీడీపీ పాలన మళ్లీ రావాల్సిన అవసరం ఉందన్నారు. వందశాతం తాను తెలుగుదేశం పార్టీలో చేరుతున్నానని తీగల కృష్ణారెడ్డి వెల్లడించారు.



## చట్టసభలపై కేసీఆర్ కు గౌరవం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీఎల్పీ నాయకుడి హోదాలో ప్రతిరోజు హాజరయ్యారని గుర్తుచేశారు. 2023 ఎన్నికల్లో కుర్చీ వేసుకుని కూర్చుని బాలు నాయక్‌ను ఓడిస్తానన్న మనిషి పత్తా లేకుండా పోయారన్నారు. లక్షన్నర కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టినా, అది కూలిందన్నారు. నల్గొండకి అవసరమైన ఎస్ఎల్బీసికి రూ. 2000 కోట్లు ఇవ్వలేదన్నారు. ప్రస్తుత సీఎం రేవంత్ పట్టుబట్టి నిధులు కేటాయించుకొని, అమెరికా వెళ్లి మిషన్ రిపేర్‌కి చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. నవంబర్, డిసెంబర్ లో రెండు మిషన్ల ద్వారా పనులు మొదలుపెట్టి 30 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. నాగార్జునసాగర్, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాలతో పాటు నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. దుర్మార్గుడు కేసీఆర్ నల్గొండ జిల్లాకు జీవనాడి లాంటి ఎస్ఎల్బీసీని నిర్లక్ష్యం చేసిందన్నారు. అందుకే, దేవుడు ఆయనను ఫాంహౌజుకు పరిమితం చేసిందన్నారు. తమది రైతు ప్రభుత్వమని, 50 కిలోమీటర్ల సొరంగం ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. వర్షాలు మీద ఆధారపడకుండా సొరంగం ద్వారా గ్రావిటీపై నీళ్లు ఇచ్చేలా చూస్తున్నామన్నారు. కల్వకుర్తికి వెళ్లే జాతీయ రహదారికి తమ శాఖ ద్వారా మంజూరు చేశామన్నారు.

# త్వరలోనే మరో 11 వేల టీచర్ పోస్టులు

- నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం మా లక్ష్యం
- మంత్రి కొండా సురేఖ
- బీఆర్ఎస్ రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసింది
- కాంగ్రెస్‌పై బురద చల్లడమే వారి పని అంటూ ఫైర్

**ప్రజానావ, అచ్చంపేట:**

గత పాలకులు ఈ రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారని, ఆదాయ వనరుగా ఉన్న రాష్ట్రం అప్పుల ఊబిలోకి నెట్టారని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. గడిచిన పదేళ్లలో గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తే..సీఎం రేవంత్ రెడ్డి రోజుకు 18 గంటలు శ్రమిస్తున్నాడని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీ ఉమామహేశ్వర ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయ చైర్మన్ గా మాధవ రెడ్డి తో పాటు.. 16 మంది డైరెక్టర్లను,ఆలయ అధికారులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. పదవులనేటివి అందరికీ రావని వచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఏ నాయకుడు కూడా అధికారం రాగానే ప్రజలను విస్మరించరాదన్నారు. బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు మంచి సలహా ఇవ్వాలని, కానీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేసీఆర్ హరీశ్ రావులను ఉద్దేశించి మండిపడ్డారు. కావాలని అధికార పార్టీ పై బురద చల్లే పనిలో ఉన్నారని విమర్శలు చేశారు.



**అందువల్లే ఆర్థికంగా సమస్యలు..**

రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రభుత్వం అమలు చేసే పథకాలు గడప గడపకు తీసుకెళ్లాని మంత్రి కొండా సురేఖ సూచించారు. నల్లమల హబ్‌గా మార్చేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. గడిచిన 10 నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే 40 వేల ఉద్యోగ పోస్టులు భర్తీ చేసిందన్నారు. గత పాలకులు సంక్షేమ పథకాల పేరుతో కాళేశ్వరం, మిషన్ భగీరథ పథకాలతో 15 వందల కోట్ల రూపాయలను బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో జమ చేసుకున్నారని ఆరోపించారు. వారి తప్పుడు విధానాల వల్లనే రాష్ట్రం ఆర్థికంగా కొట్టుమిట్టాడుతుందన్నారు. త్వరలోనే మరో 11 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేస్తుందని, నిరుద్యోగులకు వీలైనన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా

(మొదటి పేజీ తరువాయి)

అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరైట్స్ దేశాల్లో 2023 డిసెంబర్ 7వ తేదీ తర్వాత మృతి చెందిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇస్తారు. తెలంగాణకు చెందిన గల్ఫ్ మృతుల కుటుంబాలకు మాత్రమే ఎక్స్ గ్రేషియా ఇస్తారు. ఇందు కోసం గల్ఫ్ కార్మికుడి డెత్ సర్టిఫికెట్, క్యాన్సిల్ చేసిన పాస్ పోర్ట్, వర్క్ వీసా, ఎంప్లాయిమెంట్ కాంట్రాక్ట్ లేదా ఆయా దేశాల్లో పని చేసినట్టు ఏదైనా నిర్ధారణ సర్టిఫికెట్‌తో పాటు ఆయనపై డిపెండ్ అయిన కుటుంబ సభ్యుల బ్యాంక్ ఎకౌంట్‌తో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అర్హులను ఎంపిక చేస్తారని, నేరుగా మృతుల కుటుంబ సభ్యుల బ్యాంక్ ఎకౌంట్లలోనే నగదు జమ చేస్తామని పేర్కొన్నారు. గల్ఫ్‌తో కార్మికుడు మృతిచెందిన లేదా కుటుంబ సభ్యులు డెడ్ బాడీని రిసీవ్ చేసుకున్న ఆరు నెలల్లోపే ఎక్స్ గ్రేషియా కోసం జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



**1. అర్హత ప్రమాణాలు:**

మరణించిన గల్ఫ్ ఉద్యోగి జీవిత భాగస్వామి, పిల్లలు లేదా తల్లిదండ్రులను ప్రాధాన్యత క్రమంలో (తెలంగాణకు చెందినవారు) ఈ ప్రయోజనం కోసం కుటుంబ సభ్యులుగా పరిగణిస్తారు. కారణంతో సంబంధం లేకుండా 07.12.2023న లేదా తర్వాత ఏడు గల్ఫ్ దేశాలలో (బహ్రెయిన్, కువైట్, ఇరాక్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా లేదా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్) ఏదో ఒకదానిలో మరణం సంభవించి ఉండాలి.

**2.కావలసిన పత్రాలు**

**మరణించిన గల్ఫ్ ఉద్యోగి మరణ ధృవీకరణ పత్రం**

**మరణించిన గల్ఫ్ ఉద్యోగి పాస్‌పోర్ట్ రద్దు చేయబడింది**

**మరణించిన సమయంలో ఏడు గల్ఫ్ దేశాల్లో ఒకదానిలో ఉద్యోగానికి సంబంధించిన రుజువు (ఉదా., వర్క్ వీసా, ఉపాధి ఒప్పందం).**

**అర్హతగల దరఖాస్తుదారుల చెల్లుబాటు అయ్యే బ్యాంకు ఖాతా వివరాలు.**

**3. దరఖాస్తు ప్రక్రియ:**

మరణించిన గల్ఫ్ కార్మికుని కుటుంబ సభ్యుడు సంబంధిత జిల్లా కలెక్టర్‌కు అవసరమైన పత్రాలతో పాటు దరఖాస్తును సమర్పించాలి. సమర్పించిన డాక్యుమెంటేషన్ ఆధారంగా దరఖాస్తును పరిశీలించడానికి, అర్హతను ధృవీకరించడానికి జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేస్తారు.



## వేములవాడలో పలు విభాగాలు తనిఖీ చేసిన ఆలయ ఈవో

**ప్రజానావ, వేములవాడ :**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయ ఈవో శ్రీ కె. వినోద్ రెడ్డి లడ్డూ కౌంటర్, ప్రోటోకాల్ ఆఫీస్, క్యూలైన్స్, కోడె బుకింగ్ కేంద్రాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు దర్మదరంలో లేకుండా ఉండాలని ఈవో ఆలయ అధికారులకు సూచించారు. వారి వెంట ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు, ప్రోటోకాల్ పర్యవేక్షకులు అశోక్, ప్రోటోకాల్ ఇంచార్జీ ఎడ్ల శివసాయిలు ఉన్నారు.



## వేములవాడలో స్కంద మాత అలంకారంలో అమ్మవారు

**ప్రజానావ, వేములవాడ :**

వేములవాడ రాజన్న ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు సోమవారం శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు స్కందమాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం హంస వాహనంపై పట్టణ పురవీధుల గుండా హరిహరులు విహరించనున్నారని , అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ రాజన్న ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

### టీచర్ అభ్యర్థులు నియామక పత్రాల పంపిణీకి

# పటిష్ట ఏర్పాట్లు

- డీఎస్సీ పరీక్షల ద్వారా జిల్లాలో 140 మంది టీచర్లు ఎంపిక
- అక్టోబర్ 9న సాయంత్రం సీఎం చేతుల మీదుగా నియామక పత్రాల పంపిణీ
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**ప్రజానావ, సిరిసిల్ల:**

సిరిసిల్ల నుంచి 2 బస్సులు, వేములవాడ నుంచి 1 బస్సు ఏర్పాటునియామక పత్రాలు పంపిణీకు తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ డీఎస్సీ పరీక్షల ద్వారా ఎంపికైన టీచర్ అభ్యర్థులు అక్టోబర్ 9న హైదరాబాదులో జరిగే నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నియామక పత్రాలు పంపిణీ కార్యక్రమానికి అభ్యర్థుల హాజరుకు తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఖాళీగా ఉన్న 140 టీచర్ పోస్టులను డీఎస్సీ పరీక్షల ద్వారా ప్రభుత్వం భర్తీ చేయడం జరిగిందని, డీఎస్సీ ప్రకటించిన ఫలితాలు 1:3 రేషియో కింద అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించి 140 మన అభ్యర్థులను టీచర్ పోస్టులకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. అక్టోబర్ 9న హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అభ్యర్థులకు నియామక పత్రాలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి ఎంపికైన 140 మంది అభ్యర్థులు హాజరయ్యేందుకు అవసరమైన చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అక్టోబర్ 9న మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ లోని వేదికకు చేరుకునే విధంగా వేములవాడ నుంచి 1 బస్సు, సిరిసిల్ల జిల్లా కేంద్రం నుంచి 2 బస్సులు అభ్యర్థులతో బయలుదేరాలని, ప్రతి బస్సుకు ఒక లైసెన్ అధికారి ఏర్పాటు చేయాలని, అభ్యర్థులకు అవసరమైన వాటర్ బాటిల్స్ ,స్నాక్స్ మొదలగు సౌకర్యాలు కల్పించాలని, అభ్యర్థులకు టిఫిన్ ,లంచ్, డిన్నర్ సౌకర్యాలు పక్కాగా ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అభ్యర్థుల భద్రత దృష్ట్యా ప్రతి బస్సుకు ఒక పోలీసు అధికారి, ఒక ఏ.ఎన్.ఎం ఉండాలని అన్నారు. ఉదయం బస్సు ఎన్ని గంటలకు బయలుదేరుతుంది ఎక్కడి నుంచి బయలుదేరుతుంది మొదలగు సమాచారం అభ్యర్థులకు స్పష్టంగా ముందస్తుగా తెలియజేయాలని, సకాలంలో అభ్యర్థులు చేరుకునేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హైదరాబాదులో జరిగే నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లాలో ఎంపికైన అభ్యర్థులు హాజరయ్యే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ డిఇఓ రమేష్ డిఎం అండ్ హెచ్ ఓ వసంతరావు డి సి ఎస్ ఓ వసంత లక్ష్మి వేములవాడ సిరిసిల్ల ఆర్టిసి డిపో మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరం
- లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన
- ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ



**ప్రజానావ , గన్నేరువరం:**

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరంలాంటిదని , దానిని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని , రాష్ట్రంలోని పేదలందరికీ కార్పోరేట్ వైద్యం అందించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం అని మాన కొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం చికిత్స కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన 8,21,500 లక్షల చెక్కులను. ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ సోమవారం అధికారులు , నాయకుల తో కలిసి రైతు వేదికలో 37 మంది బాధితులకు పంపిణీ చేశారు. తహశీల్దార్ ఇప్ప నరేందర్,ఏఓ కిరణ్మయి, ఎంపీఓ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, బొడ్డు సునీల్, కళ్ళెం మల్లారెడ్డి, మార్గం మల్లేశంతో పాటు పలువురు అధికారులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు. అనంతరం మాదాపూర్ చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చడానికి రూ. 20 లక్ష ల సుడానిధులతో చేస్తున్న అభివృద్ధి పనులను నాయకులతో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు.



### వేములవాడలో 6వరోజు అంబరాన్నంటిన

## బతుకమ్మ సంబరాలు

**ప్రజానావ, వేములవాడ :**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బతుకమ్మ వేడుకలు అరవరోజు రాజన్న సన్నిధిలో ఘనంగా జరుగుతున్నాయి. మహిళలు సంప్రదాయ దుస్తులతో ప్రత్యేక ఆకర్షణగా దర్శనమిచ్చారు. సాంప్రదాయ దాండియా బతుకమ్మ పాటలతో ఆడి పాడి సందడి చేశారు. అధిక సంఖ్యలో మహిళా మణులు రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు కొలహలంగా మారాయి.

### శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో

## గాయత్రి హోమం



**ప్రజానావ, వేములవాడ :**

గాయత్రి హోమాన్నివేములవాడ ఎదురుగట్ల గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో అర్చకులు లక్ష్మిరాజం, సుధాకర్ చారి శాస్త్రోక్తంగా చేస్తున్నారు. ఈ హోమంలో పాల్గొన్న, హోమాన్ని చేసిన పుణ్య ఫలాలు లభిస్తాయని పండితులు అర్చకులు వెల్లడించారు. లోక కళ్యాణార్థం గాయత్రి హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.



## రాంలీలా వేడుకలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఉత్సవ కమిటీ

**ప్రజానావ, తిమ్మాపూర్:**

తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామపంచా యతీ పరిధిలోని ఎల్.ఎం.డీ కాలనీలోగల ఎస్సారెస్పీ మైదానం (రాంలీలా) లో జరిగే దసరా వేడుకలకు మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రత్యేక ఆహ్వానం అందింది. ఎల్.ఎం.డి రాంలీలా ఉత్సవ కమిటీ కన్వీనర్ కుంట రాజేందర్ రెడ్డి, కోకన్వీనర్ గవ్వ రాజేందర్ రెడ్డితో పాటు సభ్యులు సోమవారం ప్రజాభవన్( క్యాంపు కార్యాలయం)లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 12వ తేదీన జరగనున్న దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు ఇబ్బందులు పడకుండా అవసరమైన వసతులు కల్పిస్తున్నామని ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మోరపల్లి రమణారెడ్డి, ఎస్ కొండల్ రెడ్డి, తుమ్మన పల్లి శ్రీనివాస్ రావు, నోముల అనిల్, అనిల్ అట్ల అనిల్, చిన్నబోయిన రవి పాల్గొన్నారు.




## యువ రైతు తోట ప్రశాంత్ కు సన్మానం

**ప్రజానావ, గన్నేరువరం:**

గన్నేరువరం మండలంలోని మైలారం గ్రామంలో తోట ప్రశాంత్ ఆనే యువ రైతు అతని వ్యవసాయ భూమిలో ప్రభాత్ సీడ్ కంపినీకి చెందిన సూపర్ కాన్ మొక్కజొన్న పంట వేయగా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం వస్తోందని, అధికంగా కంకి పొడువు సైజ్ రావడంతో సోమవారం ప్రభాత్ సీడ్ కి చెందిన ప్రతినిధులు మహిపాల్, అనిల్ ,ఉదయ్ రెడ్డి తోట ప్రశాంత్ ను సన్మానించారు.

### ఆపన్న హస్తం అందించండి.. నిండు ప్రాణం కాపాడండి

# 8నెలల బాలుడికి అరుదైన జబ్బు...

**ఇదిగో ఇక్కడ ఆ తల్లి చేతిలో కూర్చుని ఉన్న చిన్నారిని చూశారా... చిన్నారి పేరు రిషి పుట్టి ఏడాది కూడా పూర్తి కాలేదు.చూడగానే ముద్దులొలికించే ఈ చిన్నోడిని ఓ వ్యాధి కాటేసింది. ఏడాది పూర్తి చేసుకుంటున్న సమయంలో చాలా చలాకీగా కనిపించాల్సిన కుమారుడు...తన శరీరంలోని ఒక్కో అవయవం క్రమంగా పనిచేయడం ఆపేశాయి. దీంతో ఆ తల్లిదండ్రుల వేదన అంతా ఇంతా కాదు... ఏడాది కూడా నిండని ఆ పసిబాలుడిని చూసి తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టని రోజంటూ లేదు...**

- 4నెలల్లో ఆసుపత్రుల్లో రూ. 8లక్షల ఖర్చు..
- కుమారుడి కోసం అప్పులు చేసి వైద్యం...
- మీరిచ్చే విరాళాలు మాత్రమే ప్రాణం పోయగలవని తల్లిదండ్రుల వేడుకోలు...
- ఫోన్ పే,గూగుల్ పే 6309528775...





**ప్రజానావ, ప్రజానావ:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నములకనూర్ గ్రామానికి చెందిన పైడిపల్లి వెంకటమల్లు మమత దంపతులకు ఇద్దరు సంతానం. కూతురు రిత్విక(5), కుమారుడు రిషి 8నెలలు ఉన్నారు.అంత సంతోషంగా ఉంటున్న తరుణంలో రిషిని ఓ అరుదైన జబ్బు పట్టుకుంది.వారి సంతోషం ఎంతకాలం నిలువలేదు.రిషి అంబాడలేదు,కూర్చోలేదు,కదలలేదు,టాయ్‌లెట్ కు వెళ్లలేదని ఆ తల్లి దండ్రులు ఆవేదనతో చెబుతున్నారు.సొంతంగా తన మెడను ఎలాంటి సపోర్టు లేకుండా సరిగ్గా ఉంచలేడు. ప్రస్తుతం ఎలాంటి ఫిజికల్ యాక్టివిటీ ఆ బిడ్డ సొంతంగా చేయలేదని చెబుతూ ఆ తల్లి దండ్రులుకన్నింటి పర్యంతమవుతున్నారు.కేవలం కంటి చూపు, స్పర్శ మాత్రమే రిషికి ఉన్నాయి. రోజులు గడిచే కొద్దీ శరీరంలో ఒక్కో అవయవం పనిచేయడం మానేస్తుండటంతో ఆ చిన్నారి జీవితం ప్రశ్నార్ధకంగా మారింది... గతేడాది 2024ఫిబ్రవరి 2న రిషి జన్మించాడు.బాబు పుట్టగానే ఎంతో సంతోషపడ్డామని తల్లిదండ్రులు పైడిపల్లి వెంకటమల్లు మమతలు చెప్పారు.తన ఇద్దరు పిల్లలు సందడి చేస్తుంటే చలాకీగా నవ్వేవారమని ఇప్పుడు ఆ నవ్వులు కరువయ్యాయని నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని చెబుతూ చాలా ఆవేదన చెందారు. తొలి నాలుగు నెలల్లో రిషి ఆరోగ్యం బాగా ఉందని ప్రతి చర్యకు స్పందించే వాడని తల్లిదండ్రులు చెప్పుకొచ్చారు.అయితే తన శరీరంలో ఏదో మార్పులు జరుగుతున్నాయన్న విషయాన్ని గ్రహించలేకపోయామని చెప్పారు. ఇక 2024 మే లో ఒక్కసారిగా శరీరంలో పలు మార్పులు కనిపించడంతో ఆందోళనకు గురైనట్లు చెప్పారు.పాలు త్రాగించిన, నీళ్లు తాగించిన బాలుడు చాలా ఇబ్బంది పడేవాడని చెప్పుకొచ్చారు.కొన్ని నెలలు నుండే బాలుడు మెడ కూడా సరిగ్గా పెట్టలేకపోతుండటం గమనించినట్లు వెంకటమల్లు మమత దంపతులు చెప్పారు. ఆహారం తీసుకోవడంలో చాలా ఇబ్బంది పడుతున్నాడని గుర్తు చేసుకున్నారు.కొన్ని సందర్భాల్లో నీళ్లు కూడా తాగేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాడని చెబుతూ కన్నీటి పర్యంతం అయ్యారు. వెంటనే చిన్నపిల్లల డాక్టర్‌ను కలవడంతో ఆమె ఎంఆర్ఐ తీయించమని చెప్పారని వెల్లడించారు. ఆ తర్వాత స్కాన్ రిపోర్టు తీసుకుని పెద్ద హాస్పిటల్‌కు వెళ్లమని చెప్పినట్లు చెప్పారు.అయితే అక్కడ దయాగ్నసిస్ చేసిన తర్వాత తమ కుమారుడు ఇంత పెద్ద వ్యాధితో బాధపడుతున్నాడని తెలుసుకుని కుప్పకూలారు తల్లిదండ్రులు.శరీరంలోని అవయవాలు పనిచేసేందుకు కావాల్సిన ప్రోటీన్ వ్యవస్థ ధ్వంసమైందని వైద్యులు చెప్పారు.ఇక ఆ చిన్నారి అనుభవిస్తున్న నొప్పి మాత్రం తాను ఏడ్చినప్పుడే తమకు అర్థమవుతోందని తల్లిదండ్రులు చెప్పారు. అయితే చిన్నారి శరీరంలో ధ్వంసమైన ప్రోటీన్‌ను రీప్లేస్ చేసేందుకు ఓ అద్భుతమైన మెడిసిన వచ్చిందని,అయితే అది చాలా ఖరీదుగల మెడిసిన్ వైద్యులు సూచించినట్లు తెలిపారు.చిన్నారి తిరిగి ఊపిరి తీసుకునేలా చేయగలదు, తినగలిగేలా చేయగలదు.తన గుండె కూడా సరిగ్గా కొట్టుకోగలదు. అయితే ఈ అద్భుతం జరిగి చిన్నారి తిరిగి నవ్వుతూ రావాలంటే... ఆ అద్భుతం మీరే కావాలి. అవును మీరిచ్చే విరాళాలతో మాత్రమే చిన్నారి ప్రాణాలను నిలపగలం. రోజులు గడుస్తున్న కొద్దీ బాలుడి ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. ఒక ప్రాణం నిలిపేందుకు డబ్బు పెద్ద సమస్య కాదు.రిషి ప్రాణాలను నిలుపుదాం. మీరు విరాళంగా ఇచ్చే ప్రతి వంద రూపాయలు తమ కుమారుడి ప్రాణం నిలిపేందుకు దగ్గరగా చేరుస్తుందని తల్లిదండ్రులు దీనంగా చేతులు జోడించి అడుగుతున్నారు. విరాళం అందజేసే వారు ఫోన్ పే,గూగుల్ పే 6309528775 చెయ్యాలని వేడుకుంటున్నారు.



## గునుగు పూలకు వెళ్లి బావిలో పడి వ్యక్తి మృతి

**ప్రజానావ, గన్నేరువరం:**

గన్నేరువరం మండల పరిధిలోని జంగపెల్లి గ్రామంలో ఆదివారం ఉదయం బతుకమ్మ కోసం గునుగు పూలు తేవడానికి వెళ్ళిన గుంటుక కాళిదాసు( 40) అనే వ్యక్తి పూలను కోసే క్రమంలో ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. సోమవారం ఉదయం స్థానికులు మృతదేహాన్నీ గుర్తించారు. మృతుడు భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టమ్ నిమిత్తం మృతదేహాన్నీ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించామని ఎస్సై తాండ్ర నరేశ్ తెలిపారు.



## ప్రతి బూత్ స్థాయిలో సభ్యత్వం నమోదు చేయించాలి

**ప్రజానావ, కోనరావుపేట:**

వేములవాడ నియోజకవర్గ బూత్ స్థాయిలో బీజేపీ సభ్యత్వం ఎక్కువగా నమోదు చేయాలని వేములవాడ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి చెన్నమనేని వికాస్ రావు తెలిపారు. ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలో జరిగిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. సభ్యత్వ నమోదులో వేములవాడ నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వేములవాడ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేయాలన్నారు.

## కన్నుల పండువగా దేవి నవరాత్రోత్సవాలు

**ప్రజానావ, బెజ్జంకి:**

బెజ్జంకి మండలంలోని తోటపల్లి గ్రామం లో గల శ్రీ దుర్గాదేవి మండపం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ అర్చన కార్యక్రమం నిర్వహించి, తాజా మాజీ సర్పంచ్ బోయినపల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. గ్రామస్తులు అందరూ పాడిపంటలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మ వారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కొన్నే రాములు, పోలవేణి రాములు, నల్లగొండ నర్సయ్య, రేవోజు శ్రీను, రాజు, కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు



# క్రీడలతోనే మానసికోల్లాసం

- ఉద్యోగుల్లో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయి
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- రెండో పోలీస్ అన్యువల్ స్పోర్ట్స్ మీట్ -2024 ని ప్రారంభం

**ప్రజానావ, సిరిసిల్ల:**

నిత్యం ఉద్యోగంలో బిజీగా ఉండే అధికారులకు క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని, నూతనోత్సాహం నింపడంతో పాటు ఉద్యోగుల మధ్య స్నేహ సంబంధాలను మెరుగుపరుస్తాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం ఆయన రెండో పోలీస్ అన్యువల్ స్పోర్ట్స్ మీట్ 2024 ని సిరిసిల్ల మినీ స్టేడియంలో లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు పోలీస్ క్రీడాకారులు ఒలింపిక్ కాగడ పట్టుకొని పరేడ్ గ్రౌండ్ చుట్టూ పరుగెత్తి క్రీడాజ్యోతిని వెలిగించారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అధికారులు, సిబ్బందితో కలసి షటిల్, కబడ్డీ, వాలీబల్ ఆడి అందరిలో ఉత్సాహం నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడా పోటీల్లో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందని పునరుద్ఘటించారు. ఈ మీట్ లో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహకంగా పాల్గొనాలని, ఆటల్లో గెలుపోటములనేవి సహజమేమని గెలుపోటముల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నారు. పోలీస్ విభాగంలో విధి నిర్వహణలో క్రీడలు, యోగా అనేవి ఎంతో అవసరమైనవని, క్రీడలు, యోగా నిత్యా జీవితంలో అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో భాగంగా మనం ఎంతో కఠినమైన పరిస్థితి ఎదుర్కొన వలసి వస్తుందని శారీరకంగా దృఢంగా ఉండటానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ పోటీలు మూడు రోజుల పాటు డీఏఆర్ హంటర్, సిరిసిల్ల స్ట్రయికర్స్, వేములవాడ విక్టర్స్, వేములవాడ రుద్రస్, సిరిసిల్ల సోల్జర్స్, డీఏఆర్ రేంజర్స్ జట్ల మధ్య క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ, తగ్గాఫర్, హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జావెలిన్, అథ్లెటిక్స్ క్రీడలు జరుగుతాయని, ఆటలను అందరు చక్కగా సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆర్ఐలు మధుకర్, రమేశ్, ఎస్ఐలు, వ్యాయమ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.






# ఎంఎల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే ప్రశ్నించే గొంతునవుతా

**ఎంఎల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**

**ప్రజానావ, భీమదేవరపల్లి :**

మెదక్ కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ పట్టబద్రుల ఎంఎలిసి ఎన్నికలలో తనను గెలిపించి శాసన మండలికి వంపిస్తే ఉద్యోగులు నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతున వుతానని ఎంఎల్సి స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని ఎస్ ఆర్ కె పాఠశాల ఆవరణంలో విలేకరులతో మాట్లాడారు. ట్రస్మా మాజీ అధ్యక్షులు, ముఖ్య సలహదారుగా వివిధ సంఘాలలో పనిచేసిన అనుభవంతో గతంలో ఎంఎల్సి అభ్యర్థిగా పోటీలో ఉన్నానని, బిఆర్ఎస్ పార్టీ రాజకీయ సమీకరణల నేపథ్యంలో చివరి నిమిషంలో టికెట్ కేటాయించకపోవడంతో పోటీ నుండి తప్పుకున్నట్లు తెలిపారు. గతంలో జరిగిన పొరపాటు పునరావృతం కాదని, ఈసారి పార్టీలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రస్తుత ప్రభుత్వాలు నిరుద్యోగులను పట్టించుకోవడంలేదని, నిరుద్యోగ భృతి హామీ ఇచ్చి నిర్లక్ష్యంగా చేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగుల పెన్షన్ ఇతర బెన్ఫిట్స్ అందడంలేదని తాను శాసన మండలిలో వారి తరుపున పోరాటం చేస్తానన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ అందక పోవడంతో విద్యార్థుల చదువులపై ఆ ప్రభావం పడుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలలో క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నామని, ఎంఎలిసి గెలిచిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. పట్టబద్రులందరూ నవంబర్ 6లోగా తమ ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు కాయిత నారాయణరెడ్డి, బుర్ర రాజేందర్, నమ్మిరెడ్డి, నరసింహరెడ్డి, దస్తరి ఉమా మహేశ్వర్, రమేష్, మల్లేష్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ

**బీఆర్ఎస్ పెద్దోళ్ల శ్రీనివాస్ యాదవ్**

**ప్రజానావ, బెజ్జంకి:**

మండలం లోని వివిద గ్రామాలలో పని చేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. గ్రామాలు ఈ రోజు పరిశుభ్రంగా ఉంటున్నాయి అంటే దానికి కారణం పారిశుద్ధ్య కార్మికులు. వారిని చిన్న చూపు చూడొద్దని వారు అందరి లాగే సమాజంలో గౌరవ మర్యాదలు పొందాలని వారి పట్ల ప్రతి ఒక్కరు కృతజ్ఞత భావంతో ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఉండే అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. పారిశుధ్య కార్మికులు వారి పిల్లలతో, కుటుంబ సభ్యులకు ఈ బతుకమ్మ, దసరా పండగ సంబరాలను సంతోషంగా జరుపుకోవాలని, వారికి, వారి కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో బెజ్జంకి గ్రామ కార్యదర్శి ప్రణీత రెడ్డి, స్వేరోస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్ర సురేష్ కుమార్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, బాల్ నర్సు పాల్గొన్నారు.





## ఘనంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాహుల్ జన్మదిన వేడుకలు

**ప్రజానావ, చిగురుమామిడి :**

కరీంనగర్ జిల్లా చిరుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్ జన్మదిన వేడుకలను యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పడాల రాహుల్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, రాహుల్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరారు. యువత రాజకీయాల్లోకి రావాలని, పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణతో యువత పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ షాబుద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మణ్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, మండల ఉపాధ్యక్షుడు గట్టు ప్రశాంత్, మండలం యూత్ నాయకులు జిల్లెల రమేష్, వర్కోలు సంతోష్, గొట్టె రవిబాబు, యువజన గ్రామ అధ్యక్షులు రానా ప్రతాప్ సింగ్, ఎలగందుల శివకుమార్ , గందె రాజయ్య, శివ, సందీప్, యూత్ నాయకులు, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే తలసాని పూజలు



**ఆలయానికి రూ.లక్ష విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే**

**ప్రజానావ, సికింద్రాబాద్:**

బంగారు మైసమ్మ ఆలయ అభివృద్ధి కి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం ఆయన సీతాఫల్ మండి డివిజన్ మధురానగర్ లోని శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయంలో లలితాదేవి అలంకారంలోని అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ చైర్మన్ గుర్రం పవన్ కుమార్ గౌడ్ ప్రసాదాలను అందజేసి పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరం పొడవునా ఆలయంలోని ర్వహించే కార్యక్రమాలకు అవసరమైన నిధులకోసం పడుతున్న ఇబ్బందులకు స్వస్తి పలకాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల నుండి ఒకేసారి నిధులను సేకరించి డిపాజిట్ చేయడం ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆలయంలో కార్యక్రమాలకు వినియోగించుకోవాలని సూచించారు. డిపాజిట్ కోసం తనవంతు గా లక్ష రూపాయల ను వెంటనే ఆలయ చైర్మన్ గుర్రం పవన్ కుమార్ గౌడ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఢిల్లీ బాల్ రెడ్డి, కార్పొరేటర్ సామల హేమ, సభ్యులు ధన్ శేఖర్, ప్రకాష్, ప్రమోద్, నాయకులు బాలరాజ్ యాదవ్, శైలేందర్, ఎస్ ఆర్ హాస్పిటల్ రాజు, బాబురావు, ఏసూరి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, డీఎస్ఎన్ రెడ్డి, గుర్రం మాధవి, లక్ష్మీ ఉన్నారు.

## అందుబాటులో ఉన్నా... సమస్యలు దృష్టికి తెస్తే పరిష్కరిస్తా!



**నీటి పారుదలశాఖ మహిళా ఉద్యోగులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హామీ**

**ప్రజానావ, తిమ్మాపూర్:**

ఎల్ఎండిలో కాలనీలోని ప్రజాభవన్ (క్యాంపు కార్యాలయం) నీటి పారుదలశాఖ కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఉందని, ఆ శాఖలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు తమ సమస్యల తన దృష్టికి తీసుకు వస్తే సత్వరమే పరిష్కారానికి కృషి చేస్తానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మధ్యాహ్నం ఎల్ఎండీ కాలనీలోని ఈఎన్సీ కార్యాలయం నుంచి తమ తమ కార్యాలయాలకు వెళుతున్న మహిళా ఉద్యోగులను చూసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి తన వాహనం ఆపి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగుల బాగోగులతోపాటు వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు మొదటి తేదీన వేతనాలు చెల్లిస్తోందన్నారు. తమకు ఐదు డీఏలు, ఇతర బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని మహిళా ఉద్యోగులు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకు రాగా, ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి బిల్లుల చెల్లింపునకు కృషి చేస్తానన్నారు. అలాగే బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించే విధంగా చూస్తానని వారికి హామీ ఇచ్చారు.

# దసరా కానుకగా నేతన్నలకు యార్న్ డిపో మంజూరు

- చేనేత కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..
- మాట మీద ఉండేది కాంగ్రెస్సే..
- గత బిఆర్ఎస్ పాలకులు నేత కార్మికులను మోసం చేశారు..
- యార్న్ డిపోతో వేలాదిమంది కార్మికులకు ప్రయోజనం..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు



**ప్రజానావ, కరీంనగర్:**

సిరిసిల్ల నేత కార్మికులు గత 30 ఏళ్లుగా ఎదురు చూస్తున్న యార్న్ డిపో దసరా కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. వేములవాడలో యార్న్ డిపో మంజూరుతో సిరిసిల్లలో వేలాది మంది కార్మికులకు ప్రయోజనం కలుగనుందని ఉందని తెలిపారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ సిరిసిల్ల నేత కార్మికుల 30 ఏళ్ల కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు సిరిసిల్లలో యార్న్ డిపో ఏర్పాటు చేస్తామంటూ ప్రగల్బాలు పలికారని మండిపడ్డారు. మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఆ విషయాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. యార్న్ డిపో మంజూరు చేయించలేక పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. గత బిఆర్ఎస్ పాలకులు నేత కార్మికులను ఓట్ల కోసం వాడుకున్నారు తప్ప వారి ప్రయోజనాలు ఏనాడు పట్టించుకోలేదని మండిపడ్డారు. నేత కార్మికుల కష్టాలను చూసి రాష్ట్ర ముఖ్యమంత్రి వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ బిల్లుల బకాయిని కూడా తీర్చారని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలకులు 10 ఏళ్ల కాలంలో సాధించినది కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లోనే యార్న్ డిపో మంజూరు చేసి నేత కార్మికుల కల నెరవేర్చిందని స్పష్టం చేశారు. యార్న్ డిపోను వేములవాడలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, డిపో ఏర్పాటుకు తక్షణం 50 కోట్ల రూపాయలు కేటాయించిందని వెల్లడించారు. వేలాది కార్మికులకు ఇబ్బందులు తప్పుతాయని, ఉచితంగా యార్న్ లభించడంతోపాటు చేతినిండా పని దొరుకుతుందని తెలిపారు. గతంలో నేత కార్మికులు యార్న్ కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి నానా ఇబ్బందులు పడేవారని, ఆ ఇబ్బందులు పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం యార్న్ డిపో మంజూరు చేసిందని చెప్పారు. యార్న్ డిపో మంజూరు తో బతుకమ్మ సంబరాలు, దసరా పండుగను నేత కార్మికులు మరింత ఘనంగా వారి ఇళ్లలో వెలుగులు నిండేలా జరుపుకుంటారని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఇందుకోసమే బతుకమ్మ, దసరా పండుగను కార్మికులు వైభవంగా జరుపుకోవాలని ప్రభుత్వం యార్న్ డిపో మంజూరు చేసిందని తెలిపారు. నేత కార్మికులకు టెస్కో ఆధ్వర్యంలో క్రెడిట్ పై యార్న్ ను ఇవ్వడంతో పాటు ఉత్పత్తి అయిన వస్త్రాన్ని సైతం టెస్కోనే కొనుగోలు చేయనుందని తెలిపారు. దీంతో ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది కార్మికులకు ఎంతో లాభం కలుగుతుందని వెలిచాల రాజేందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. వేములవాడ కేంద్రంగా యార్న్ డిపో మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఇందుకు ప్రత్యేకంగా కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు ఎమ్మెల్యేలకు వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# మాదాపూర్ చెరువుకు మహార్దశ..

## మినీ ట్యాంక్ బండ్ గా మాదాపూర్ ఊర చెరువు..

## ఎమ్మెల్యే కవ్వంపల్లి చొరవతో 20 లక్షలు నిధులు విడుదల చేసిన సుడా..

## హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**ప్రజానావ, గన్నేరువరం:**

మండలంలోని మాదాపూర్ ఊరు చెరువుకు మహర్దశ పట్టనుంది. మాదాపూర్ గ్రామ ప్రజలు ఎప్పుడు ఎప్పుడా అని ఎదురు చూస్తున్న మినీ ట్యాంక్ బండ్ కల త్వరలోనే సాకారం కానుంది.. ఇందుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి స్థానిక నాయకుల కృషి, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి చొరవతో చెరువు మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) రూ. 20 లక్షణాల నిధులను మంజూరు చేసింది. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్థానిక నేతలతో కలిసి మాదాపూర్ చెరువు కట్టపై మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి సంబంధించిన విషయాలపై చర్చించారు. దీంతో త్వరలోనే తమ గ్రామానికి మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే సత్యనారాయణ వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు ఉపేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిటకూరి అనంత్ రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాతంగి అనిల్, కాంగ్రెస్ నాయకులు తిప్పర్తి పరిపూర్ణాచారి, చింతల శ్రీధర్ రెడ్డి, దుడ్డు మల్లేశం, మార్గం మల్లేశం, కళ్లెం మల్లారెడ్డి, పుల్లెల జగన్, మాదాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కుమ్మరి సంపత్ పాల్గొన్నారు.



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి , కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని బీఆర్ఎస్ మానకొండూర్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ ఎలా శేఖర్ బాబు, సొల్లు అజయ్ వర్మతో కలిసి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా శేఖర్ బాబు బెజ్జంకి మండలం లోని బేగంపేట గ్రామం నుండి గన్నేరువరం మండలంలోని చీమలకుంటపల్లి మీదుగా గునుకుల కొండాపూర్ వరకు డబల్ రోడ్ నిర్మాణం చేపట్టాలని కోరగా మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందించారని ఎలా శేఖర్ బాబు తెలిపారు. - ప్రజానావ, కరీంనగర్

# బతుకమ్మ సంబరాలు




**ప్రజానావ, సికింద్రాబాద్ :**

సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవాలయం ప్రాంగణంలో సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు రాంగోపాల్ పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో స్థానిక మహిళా బస్తీవాసులు, పోలీసులు, భక్తులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ సందర్భంగా సౌండ్ బాక్స్ బహుకరణ



**ప్రజానావ, బెజ్జంకి:**

బెజ్జంకి మండలంలోని దాచారం, బెజ్జంకి ఎక్స్ రోడ్ గ్రామాల్లో బతుకమ్మ పండుగ సందర్భంగా దాచారం గ్రామ తాజామాజీ ఎంపీటీసీ సభ్యులు బిజెపి మండల అధ్యక్షులు కొలిపాక రాజు దాచారం గ్రామంలోని మున్నూరు కాపు వీధి మహిళలకు,బెజ్జంకి క్రాసింగ్ గ్రామ మహిళలకు సౌండ్ స్పీకర్స్ బహుకరించారు.ఈ సందర్భంగా కొలిపాక రాజు మాట్లాడుతూ చారిత్రాత్మకంగా,బతుకమ్మ అంటే జీవిత పండుగ అని,ఈ ప్రస్తుత సంవత్సరం ఉత్పత్తికి సహాయపడిన పంట మరియు ఆదాయానికి పార్వతీ దేవి ఆశీస్సుల కోసం కృతజ్ఞతలు తెలుపుతూ జరుపుకుంటారని తన వంతుగా మహిళలకు సౌండ్ బాక్స్ లు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## శౌర్య యూత్ అధ్యక్షునిగా సంగెము రూపేష్



**బెజ్జంకి, ప్రజానావ:**

మండల కేంద్రంలోని ఎల్లంపల్లి గ్రామంలో శౌర్య యూత్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సంగెం రూపేశ్, గౌరవ అధ్యక్షులుగా సంగెం సంపత్, దార్ల సురేష్, రొడ్డ సంపత్ , ఉపాధ్యక్షులుగా రొడ్డ లక్ష్మణ్ ఎడ్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా సంగెం సంపత్, సహాయ కార్యదర్శిగా మాసం ఎల్లయ్య, మంద అశోక్, కోశాధికారి బోనగిరి రూపేష్ యూత్ సభ్యులు సంగెం మదు ,రోడ్డ మల్లేశం, సంగెం ఎల్లయ్య, రోడ్డ రాజు, దార్ల సంతోష్ , మాసం పరశురాములు, సంగెం అనిల్, మాసం నరేష్ , సంగెం సతీష్, సంగెం కృష్ణ, ఎలా రవి, మాసం లోకేష్, సంగెం మోహన్ , బోనగిరి స్వామి, దుగ్యాని మహేష్, రోడ్డ సదు తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సంగెం రూపేశ్ మాట్లాడుతూ శౌర్య యూత్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు సమాజానికి సహకారంగా నిలవడానికి ముందుంటామని మండలంలో మిగతా యూత్ క్లబ్ లకు ఆదర్శంగా నిలబడే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు




## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 82 దరఖాస్తుల రాక

**ప్రజానావ, సిరిసిల్ల:**

వివిధ సమస్యలపై ప్రజావాణికి వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం చేయవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడారు. ఆయా శాఖలకు వస్తున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. అనంతరం రెవెన్యూ శాఖ సమస్యలను కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా ఆయా మండల ప్రజా పరిషత్ అధికారులు మరియు తహసీల్దార్లతో సమీక్షించారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 38, జిల్లా పంచాయతీ అధికారికి 7, వ్యవసాయ శాఖకు 6, సిరిసిల్ల మున్సిపల్, ఉపాధి కల్పన శాఖ, డీఎండబ్ల్యూఓకు నాలుగు చొప్పున, ఎంపీడీవో కోనరావుపేటకు, నీటి పారుదల శాఖకు రెండు చొప్పున, వేములవాడ మున్సిపల్, ఎంపీడీవో తంగళ్ళపల్లి గంభీరావుపేట, బోయినపల్లి, వీర్నపల్లి కార్యాలయాలు, డిడబ్ల్యూఓ, ఎస్సీ కార్పొరేషన్, నీటిపారుదల శాఖ, డీఎస్ సీడీఓ, ఈఈ పిఆర్, సర్వే, విద్యాశాఖ, సెస్, హ్యాండ్లు హ్యాండ్లూ అండ్ టెక్స్టైల్స్, పరిశ్రమల శాఖ కార్యాలయాల కు ఒకటి చొప్పున వచ్చాయి. ఇక్కడ డీఆర్డీఓ శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రుగుదొడ్లు ఏర్పాటు చేశారు.. తలుపులకు తాళాలు తీయడం మరిచారు




- జగిత్యాల బస్టాండ్ లోని వచ్చే పోయే భక్తులకు ఇబ్బందిగా మారిన వైనం
- అధికారులు నిర్మించి తాళం తీయకపోవడంతో నిరూపయోగంగా మారిన మహిళల మరుగుదొడ్లు
- అధికారుల తీరుపై మండిపడుతున్న భక్తులు

**ప్రజానావ, ప్రజానావ:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో జరిగే మహాశివరాత్రి జాతర సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అందుబాటులో మరుగుదొడ్లు, తాత్కాలికంగా బయో టాయిలెట్లను ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. అయితే జగిత్యాల బస్టాండ్ లో ఇటీవల నూతనంగా మరుగుదొడ్లను నిర్మించారు. కానీ తాళాలు తీయడం అధికారులు మర్చిపోవడంతో జాతరకు వచ్చిన మహిళ భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా అందుబాటులో మరుగుదొడ్లు లేకపోవడంతో అవస్థలు పడుతున్నామని నిర్మించినటువంటి మరుగుదొడ్ల తాళాలు వెంటనే తీసివేయాలని లేకుంటే తాళాలు పగలగొట్టి అయిన వాడుకలోకి తీసుకువస్తామని కొంతమంది భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మరుగుదొడ్లను నిరుపయోగంగా ఉంచకుండా 24 గంటల్లో భక్తులకు సౌకర్యవంతంగా వాడుకోవడానికి అందుబాటులోకి తీసుకురావాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు..

# అగ్రవర్ణాలకు ఒక న్యాయం, అణగారిన వర్గాలకు ఒక న్యాయమా?




## జక్కని సంజయ్ కుమార్

**ప్రజానావ, బెజ్జంకి:**

సిద్దిపేట జిల్లా, కొమురవెల్లి మండలం, గురువన్నపేట మండలానికి చెందిన 7వ తరగతి చదువుతున్న బీసీ కురుమ మైనర్ బాలికపై అఘాయిత్యం చేసిన కామందుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పెద్దోల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ నేత పాల్గొని అగ్రవర్ణాలకి ఒక న్యాయం, బిసిలకు ఒక న్యాయమా ? అని వెంటనే హత్యాచార కారకులను వెంటనే శిక్షించాలని లేని పక్షంలో తమ నిరసనలు కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీసీ సంఘాల నాయకులు,దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

# ఢిల్లీకి మూటలు పంపడంతో రేవంత్ బిజీ

- కాంగ్రెస్ ఒక్క కొత్త నోటిఫికేషన్ అయినా ఇచ్చిందా?
- నిరుద్యోగులను ఎందుకు మోసం చేస్తున్నారు?
- అమ్మాయిలకు ఇస్తామన్న ఎలక్ట్రిక్ స్కూటీలు ఎక్కడ?
- బీఆర్ఎస్ హయాంలో లక్షా 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం
- బీఆర్ఎస్ నేత బాల్క సుమన్



**ప్రజానావ, ఖైరతాబాద్:** ఢిల్లీకి మూటలు తీసుకెళ్లడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఆరోపించారు. తమ ప్రభుత్వం గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు ఇప్పుడు నియామక పత్రాలు ఇస్తూ హడావుడి చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ పాలనలో కొన్ని ఉద్యోగాలు భర్తీ చేశారని ప్రశ్నించారు. ప్రియాంకా గాంధీ డిక్లరేషన్ లో చెప్పినట్టు నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. సోమవారం ఆయన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన రేవంత్ రెడ్డి మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో యూత్ డిక్లరేషన్ పేరుతో ప్రియాంక గాంధీతో సభ ఏర్పాటు చేశారు. యూత్ డిక్లరేషన్ సభలో నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీతో చెప్పించారు. ప్రతి సంవత్సరం ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది. 18 ఏళ్ళు నిండిన ఆడపిల్లలకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామని చెప్పారు. కానీ ఏ ఒక్క హామీ నెరవేరలేదని సుమన్ ధ్వజమెత్తారు. అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు. నిరుద్యోగుల ఓట్ల కోసం జాబ్ క్యాలెండర్ అని యువతను నమ్మించి మోసం చేశారు. ప్రభుత్వ రంగంలో లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని బీఆర్ఎస్ చెప్పింది. మేము అధికారంలో ఉన్నప్పుడు లక్షా 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాము.' అంటూ సుమన్ విమర్శించారు.



నవరాత్రోత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కొలువుదీరిన అమ్మవారి మంటపం దగ్గర సోమవారం కుంకుమ అర్చన నిర్వహించారు. ఈ పూజకు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. - ప్రజానావ, ఖైరతాబాద్



దేవి నవరాత్రోవాల్లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఐదో రోజు స్కందమాత అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. సోమవారానికి తోడు దేవీ నవరాత్రోత్సవాలు తోడవ్వడంతో భక్తులు స్వామివార్ల దర్శనానికి పోటెత్తారు. - ప్రజానావ, వేములవాడ



ఖైరతాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీజేఆర్ నగర్‌కు చెందిన ఫిల్మ్ నగర్ నివాసి నరేశ్‌కు రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే దానం నాగేందర్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు కష్టకాలంలో అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఫిల్మ్ నగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింహారావు, బీజేఆర్ నగర్ బస్తీ అధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి దామోదర్, బాల్‌రాజ్ గౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు. - ప్రజానావ, ఖైరతాబాద్



## మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడిగా పోషన్న

**ప్రజానావ, బుగ్గారం :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల అధ్యక్షుడిగా జాబ్ పోషన్న ఎంపికయ్యారు. సోమవారం మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించగా జాబ్ పోషన్న ఎన్నికల్లో గెలుపొందారు. ఈ సందర్భంగా సభ్యులంతా గెలుపొందిన జాబ్ పోషన్నను ఘనంగా సన్మానించారు.

## ఫుట్ ఓవర్ బ్రిడ్జిలతో ప్రమాదాలకు చెక్

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**ప్రజానావ, కుత్బుల్లాపూర్ :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అండర్ పాస్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్‌లు నిర్మించామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. సోమవారం షాపూర్‌నగర్ ప్రధాన రహదారిలో దాదాపు మూడున్నర కోట్లతో నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ని ఎమ్మెల్యే కేపీ వివేకానందా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, నేడు మహానగర అభివృద్ధిపై పాలకుల అలసత్వాన్ని ఎమ్మెల్యే కేపీ వివేకానందా ఎండగట్టారు. మహానగరాభివృద్ధిలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 54 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించామన్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ నిర్మాణాలతో నాడు అడుగడుగునా అభివృద్ధి జరిగితే, నేడు అభివృద్ధి కుంటుపడిందన్నారు. కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు జీడిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లపై పునః సమీక్షించాలి

**ప్రజానావ, సిరిసిల్ల:**
కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అగ్రవర్ణాల పేదలంటూ 2శాతం ఉన్న అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ ద్వారా 10శాతం రిజర్వేషన్లు కేటాయించి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా లంబాడ ఐక్యవేదిక రాష్ట్ర ఇన్‌చార్జి నరేశ్ నాయక్, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్ మాట్లాడుతూ తరతరాలుగా అంటరానివారిగా, వెట్టి చాకిరి చేస్తూ విద్యా లేక సమాజానికి దూరంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలను అందరితో సమానత్వం కల్పించాలని భారత రాజ్యాంగంలో అంబేద్కర్ రిజర్వేషన్‌ను కల్పించారన్నారు. ఈ రిజర్వేషన్‌తో ఆయా వర్గాల సామాజిక ఆర్థిక పరిస్థితులు మెరుగుపడి సమానత్వం వైపు అడుగులు వేయాలన్న ఉద్దేశాన్ని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎత్తేయాలని కుట్ర పన్నుతుందన్నారు. జనాభా దామాషా ప్రకారమే సమాన రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు మాసం సుమ, లైవ్ మండల అధ్యక్షుడు వెంకటేశ్, అరుణ్, నిషాల్, కిరణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## గొల్లపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజానావ, గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గొల్లపల్లి ఎస్ఐ చిర్ర సతీశ్ ప్రారంభించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 120 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 70 మంది శస్త్ర చికిత్సలకు ఎంపికయ్యారు. ఇందులో 35 మందిని రేకుర్తి కంటి ఆస్పత్రికి ఆపరేషన్ నిమిత్తం పంపించారు. మిగతా 35 మందికి మరో తేదీ నిర్ణయిస్తామన్నారు. ఈ క్యాంపులో షుగర్ పరీక్ష చేయడంతో పాటు భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో గొల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ముస్కు కరుణాకర్ రెడ్డి, రేకుర్తి కంటి ఆస్పత్రి చైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్, రీజనల్ తన్నీరు రాజేందర్, కార్యదర్శి సాయిని నరహరి, కోశాధికారి శాతల సత్యనారాయణ, మహంకాళి శేఖర్, బోల్లం రమేష్, చాడ వెంకటరమణ, అశోక్ రావు, బలభక్తుల కిషన్, సురేష్, తాడూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## బహుజన బతుకమ్మను విజయవంతం చేయాలి

**ప్రజానావ, జగదేవపూర్ :** గత 15 సంవత్సరాలుగా భూస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పీడిత కులాల పక్షాన విమలక్క నిర్వహిస్తున్న బహుజన బతుకమ్మను విజయవంతం చేయాలని బహుజన బతుకమ్మ నిర్వాహకులు అక్కారం సత్తయ్య, రామచంద్రం కోరారు. సోమవారం జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో బహుజన బతుకమ్మ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలను నిరసిస్తూ స్త్రీలు గౌరవంగా జీవించే హక్కును చాటి చెబుతూ బహుజన బతుకమ్మను విమలక్క బహుజన బతుకమ్మ నిర్మాణ కమిటీ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బహుజన బతుకమ్మ కార్యక్రమం ప్రారంభించామన్నారు. అందుకే చైతన్యయుతమైన తెలంగాణ సమాజం వివక్ష నుంచి స్త్రీలను, విధ్వంసం నుంచి పర్యావరణాన్ని రక్షించడానికి సాగుతున్న బహుజన బతుకమ్మ ఉద్యమంలో భాగం కావాలని పిలుపునిచ్చామన్నారు. 2010లోనే తెలంగాణ బిల్లు పెట్టాలనే అంశంతో మొదలై వనరుల విధ్వంసాన్ని, చెరువులు కుంటలు, మద్యం మత్తును, అంటరానితనాన్ని, యురేనియం తవ్వకాలను, ప్రకృతి వ్యవసాయాన్ని, ఎత్తి పడుతూ బహుజన బతుకమ్మ వచ్చిందన్నారు. ఈసారి స్త్రీలపై లైంగిక అత్యాచారాలకు నిరసనగా బహుజన బతుకమ్మ 'పూల కవాతుస్త్రీల కవాతు' అంటూ పిలుపునిస్తుందన్నారు. కార్యక్రమంలో రాజయ్య, రామకృష్ణారావు, ఐలయ్య, నర్సింహ్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, అశోక్, పరశురామ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎంఆర్స్ మేసేంజర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ



**ప్రజానావ, జగదేవపూర్ :** తెలంగాణ రాష్ట్ర ఎంఆర్స్ మేసేంజర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బరిగెల సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఉప్పల్‌లో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల వనరుల కార్యాలయంలో పనిచేసే సత్యనారాయణను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్స్ మేసేంజర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మేసేంజర్లకు కనీస వేతనం చెల్లించాలని కోరారు. తదితర సమస్యలపై త్వరలోనే రాష్ట్ర విద్యశాఖ అధికారులను కలుస్తామన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి రుద్రగిరిలకు కృతజ్ఞతలు తెలిపారు.



## అమెరికా సామ్రాజ్యవాద దిష్టిబొమ్మ దహనం

**ప్రజానావ, బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక కాంటా చౌరస్తా వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అమెరికా సామ్రాజ్య వాద దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వామపక్ష, నాయకులు మాట్లాడుతూ యూఎన్వో, భద్రతామండలి అగ్రరాజ్యాల జీవ సంస్థలుగా మారాయని మండిపడ్డారు. పాలాస్తీనపై చేస్తున్న దాడులను ఆపాలని, యుద్ధ విరమణ పాటించాలని డిమాండ్ చేశారు. పశ్చిమఆసియాలో కమ్ముకున్న యుద్ధమేఘాలు వర్ధమాన వెనకబడిన దేశాలపై తీవ్ర ప్రభావం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకుడు చాంద్ పాషా టీఎన్‌టీయూసీ నాయకుడు మణిరామ్‌సింగ్, వామపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ రక్షణకు ఆయుధం మార్షల్ ఆర్ట్స్

- కరాటే మాస్టర్ రాజమల్లు

**ప్రజానావ, లక్షెట్టిపేట :** ఆత్మ రక్షణకు ఆయుధం మార్షల్ ఆర్ట్స్ అని, కరాటే ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థిరత్వం ఏర్పడుతుందని, కుంగ్‌ఫూ నేర్చుకోవడం వల్ల ఆత్మస్థైర్యం పెంపొందడంతో పాటు, ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని కరాటే మాస్టర్ రాజమల్లు అన్నారు. సోమవారం పట్టణంలోని గురునానక్ గార్డెన్స్‌లో డ్రాగన్ స్వార్డ్ కుంగ్‌ఫూ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు, ఆత్మరక్షణ కోసం ప్రతిఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు. మారుతున్న సమాజంలో ముఖ్యంగా మహిళలు, అమ్మాయిలకు ఆత్మ రక్షణ విద్య అవసరమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డ్రాగన్ స్వార్డ్ కుంగ్‌ఫూ అకాడమీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వీటిని కలిపి తింటున్నారా..
# చాలా డేంజర్!



**మన ఆరోగ్యానికి సంబంధించి మనం తీసుకునే ఆహారం ఎంతో ప్రభావం చూపుతోందన్న విషయం మనందరికీ తెలుసు.. బిజీ బిజీ జీవితాలతో ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టక చాలామంది పలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. దీనికి చాలా కారణాలు ఉంటాయి. మంచి ఆహారం తీసుకోకపోవడం కూడా ఒక కారణం కావచ్చు. అలాగే తీసుకునే ఆహారంలో కొన్ని కాంబినేషన్లు కూడా మన ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తాయి. కొన్ని సమయాల్లో కొన్ని ఆహార కలయికలకు దూరంగా ఉండాలని ఆరోగ్యనిపుణులు సూచిస్తున్నారు. ఇలాంటి కొన్ని ఫుడ్ కాంబినేషన్లు ఏంటో చూసేయండి...**

ప్రస్తుతం చాలామంది అధిక బరువు సమస్యతో బాధపడుతున్నారు. మీరు కూడా బరువు తగ్గే ప్లాన్ లో ఉంటే ఖచ్చితంగా ఈ ఆహార కలయికలకు దూరంగా ఉండాలి. ఈ రెండు పదార్థాలను కలిపి తినడం వల్ల మీ బరువు తగ్గడానికి బదులు పెరుగుతుంది. అంతే కాకుండా అనారోగ్యం పాలవడం గ్యారంటీ అవేంటో తెలుసుకుందాం..

**టీ లేదా కాఫీ - ప్రాసెస్ చేసిన స్నాక్స్ :**
టీ లేదా కాఫీతో ఒక విధమైన అల్పాహారం తీసుకోవడం ఒక సాధారణ అలవాటుగా ఉంటుంది. ఈ కలయిక అసిడిటీకి దారితీయడమే కాకుండా, బిస్కెట్లు, ప్రిజర్వేటివ్‌లను కలిగి ఉన్న కుకీల వంటి అధికంగా ప్రాసెస్ చేసిన స్నాక్స్ మీ శరీరానికి హానికరం. ముఖ్యంగా మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నప్పుడు.. డీప్‌ఫ్రైడ్‌లను మానేయాలి.

**చికెన్ - పప్పు :**
కొన్నిసార్లు చాలా ప్రోటీన్ మీ జీర్ణవ్యవస్థను గందరగోళానికి గురి చేస్తుంది. ఇది మీ తప్పు లేకుండా అనవసరంగా బరువు పెరగడానికి దారితీస్తుంది. కావున, చికెన్, పప్పు వంటి ప్రోటీన్ ఆధారిత ఆహారాలను తీసుకోవాలనుకుంటే వాటిని విడిగా భోజనంలో తీసుకోండి. కలిపి తినకుండా ఉండటానికి ప్రయత్నించండి.

**వైట్ బ్రెడ్ - పెరుగు :**
తరచుగా, సమయాన్ని ఆదా చేయడానికి కొందరు అల్పాహారంగా శాండ్‌విచ్, గడ్డకట్టిన పెరుగు తింటారు. ఇవి మీ శరీరానికి ఎంతో హాని చేస్తాయి. వైట్ బ్రెడ్ అధిక గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే అది మీకు సరైనది కాదు. బరువు తగ్గాలనుకుంటే, వైట్ బ్రెడ్‌కు బదులుగా మల్టీగ్రెయిన్ లేదా బ్రౌన్ బ్రెడ్‌ను తీసుకోండి. కానీ, పెరుగుతో కలిపి ఎప్పుడూ తినకండి.

**పాలు - అరటిపండు :**
పాలు, అరటిపండు రెండూ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. వాటిలో అనేక పోషక ప్రయోజనాలున్నాయి. అయితే, వాటిని కలిపి తినడం వల్ల వాటి పోషక భాగం నాశనం అవుతుంది. బరువు కూడా పెరుగుతుంది. అందుకే అరటిపండు, పాలు విడివిడిగా తీసుకోవాలి. రెండింటి తినేందుకు కనీసం అరగంట గ్యాప్ ఇవ్వాలి.

**బొప్పాయి–పాలు/పెరుగు :**
బొప్పాయిలో పాలు, పెరుగు కలిపి ఎప్పుడూ తినకూడదు. ఇలా రెండింటిని కలిపి తింటే దగ్గు, తలనొప్పి, జలుబు వంటి సమస్యలు వస్తాయి. నారింజ రసం, నిమ్మ రసం, కాకరకాయ వంటి ఆహార పదార్థాలను కూడా బొప్పాయితో కలిపి తినకూడదు.

**చేపలు–పెరుగు :**
పెరుగు, చేపల మిశ్రమం ఆరోగ్యానికి హానికరం. ఆయుర్వేదం ప్రకారం, చేప, పెరుగు వ్యతిరేక ప్రభావాన్ని కలిగి ఉంటాయి. ఇది శరీరంలో అసమతుల్యతను కలిగిస్తుంది. ఇది అలెర్జీలు, దద్దుర్లు, ఇతర చర్మ సమస్యలను కలిగిస్తుంది.



# తేన్పులు..
# డేంజర్ బెల్స్



అతిగా తేన్పులు రావడం అనారోగ్య కారకం అంటున్నారు నిపుణులు. మాములుగా తేన్పులు రావడం పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కానీ పదే పదే తేన్పులు వస్తున్నాయంటే డేంజర్ బెల్స్ మోగినట్టే. అసలు తేన్పులు తరుచుగా రావడానికి కారణం ఏమిటి? ఈ కథనంలో తెలుసుకుందాం..

**తేన్పులు ఎందుకొస్తాయి?**
మనం తినేటప్పుడు, తాగేటప్పుడు కొంత గాలి లోనికి వెళ్తున్నది. ఈ గాలి జీర్ణాశయం పై భాగంలో నిలిచిపోతుంది. జీర్ణాశయం కాస్త ఉబ్బుతుంది. ఆ సమయంలో అన్నవాహిక, జీర్ణాశయం కలిసే చోట కండరం కాస్త తెరచుకుంటుంది. దీంతో గాలి తేన్పుల రూపంలో బయటకు వస్తుంది. తేన్పులు రావడం వల్ల జీర్ణాశయానికి ఎలాంటి ఇబ్బందులు కలగవు. జీర్ణాశయంలోని జీర్ణ రసాలు గొంతులోకి రావడం వల్ల తేన్పులు అతిగా వస్తాయి. వేగంగా తినడం, తాగడం, కూల్ డ్రింక్స్ తీసుకోవడం, ధూమపానం, మద్యపానం కారణంగా తేన్పులు ఎక్కువగా వస్తాయి. తేన్పులు రావడానికి ఇతర కారణాలు..

తీసుకున్న ఆహారం సరిగా జీర్ణంకాని సమయంలో తేన్పులు అధికంగా వచ్చే అవకాశం ఉంటుంది. అజీర్ణం కారణంగా ఛాతిలో మంట, కడుపు ఉబ్బరం, తేన్పులతో పాటు అనారోగ్యంగా అనిపిస్తుంది. గొంతులోకి ఘాటైన ఆమాల్లు వచ్చి మంట ఏర్పడుతుంది. తిన్న తర్వాత కనీసం మూడు గంటలకు నిద్రపోవడం వల్ల జీర్ణ సమస్యలు రావు. స్పైసీ, ఫ్యాటీ ఫుడ్స్ తీసుకోవడం వల్ల కూడా అజీర్ణం ఏర్పడుతుంది.

**ఆమ్లాలు పైకి రావడం**
జీర్ణాశయంలోని ఆమ్లాలు అన్నవాహికలోకి ఎగదన్నుండం వల్ల గుండెల్లో మంట ఏర్పడుతుంది. దగ్గు, ఎక్కిళ్లు వస్తుంటయి. నోటి దుర్వాసన, ఉబ్బరం, అనారోగ్యం కలుగుతుంది. కాఫీ,టమాటాలు, ఆల్కహాల్, చాక్లెట్, కొవ్వు పదార్థాలు తీసుకోవడం ఎసిడిటీ ఏర్పడుతుంది.

**గ్యాస్ట్రిటిస్**
గ్యాస్ట్రిటిస్ కారణంగా కడుపు ఎగువ భాగంలో నొప్పితో పాటు అసౌకర్యం కలుగుతుంది. భోజనం తిన్న వెంటనే కడుపు నిండినట్లు అనిపిస్తుంది. వికారం, వాంతులుతో పాటు ఆకలి తగ్గుతుంది. వారం రోజుల కంటే ఎక్కువ కడుపునొప్పి, అజీర్ణ సమస్యలు తలెత్తితే డాక్టర్ ను సంప్రదించాలి. అజీర్ణం కారణంగా పొట్టలో పుండ్లు ఏర్పడుతాయి. దీనిని గ్యాస్ట్రిక్ అల్సర్స్ అనికూడా పిలుస్తారు. పేగు గోడలలో పుండ్లు ఏర్పడుతాయి. కడుపులో పుండ్లు ఏర్పడ్డం వల్ల మంట, నొప్పి ఏర్పడుతుంది.

**ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**
అసలు తేన్పులు రాకుండా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం.. చాలా మంది గబాగబా భోజనం ముగిస్తూ ఉంటారు. ఇలా చేయడం వల్ల తేన్పులు వచ్చే చాన్స్ ఉంది. కాబట్టి నెమ్మదిగా ఆహారం తీసుకోవాలి. ద్రావణాలు కూడా చాలా నెమ్మదిగా తాగాలి. బ్రోకలీ, క్యాబేజీ, బీన్స్, పాల ఉత్పత్తులకు కాస్త దూరంగా ఉండటం మంచిది. సోడా, బీర్ లాంటి ఫ్రిజ్ లో పెట్టిన కూల్ డ్రింక్స్ కు దూరంగా ఉండాలి. ధూమపానం చేయొద్దు.



# ఈ ఫుడ్ తీసుకోండి..
## ఎముకలు ఉక్కులా దృఢంగా ఉంటాయి

**కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు ఇప్పుడు సర్వ సాధారణమైన సమస్యగా మారిపోయింది. ఎముకల్లో పటుత్వం లేక పోవడం వల్లే ఇటువంటి సమస్యలు వస్తున్నాయి. అయితే కొన్ని రకాల ఆహారపదార్థాలు తీసుకోవడం వల్ల ఎముకలు ఉక్కులా దృఢంగా ఉంటాయి. ఎముక పటుత్వానికి అవసరమైన కాల్షియం కూడా అందుతుంది. కాల్షియంతో పాటు, జింక్, భాస్వరం, రాగి మొదలైనవి కూడా వాటి లోపల ఉంటాయి.**



ఈ ఫ్రూట్స్ తరుచూ తీసుకోండి
జామ, నారింజ వంటి పండ్లలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. 100 గ్రాముల జామపండులో 18మిల్లీగ్రాముల కాల్షియం ఉంటుంది. యాపిల్స్, అరటిపండ్లు మరియు నారింజలు కూడా ఈ ఖనిజాన్ని అందిస్తాయి. ఇతర సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది కొల్లాజెన్‌ను నిర్మించడంలో సహాయపడుతుంది. కొల్లాజెన్ ఎముకల బలాన్ని కాపాడుతుంది. బాదం, వాల్‌నట్స్, జీడిపప్పు వంటి నట్స్‌లో కూడా కాల్షియం పుష్కలంగా ఉంటుంది.

**నువ్వులు ఎముకలకు ఎనర్జీ**
నువ్వులు, అవిసె గింజలలో కాల్షియం, మెగ్నీషియం ఫాస్పరస్ ఉంటాయి. ఎముకలను బలోపేతం చేయడానికి ఈ ఖనిజాలు అవసరం. వీటిని మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీ ఎముకలను మందంగా మార్చుకోవచ్చు. కూరగాయలతో ఎముకలు కూడా బలపడతాయి. బచ్చలికూర, మెంతులు మరియు బ్రోకలీ వంటి ఆకుకూరలు విటమిన్ కె, కాల్షియం మరియు మెగ్నీషియంను అందిస్తాయి. ఇవి ఎముకల సాంద్రత బలాన్ని పెంచుతాయి.

**పాలు, పెరుగు, పనీర్**
ఎముకల బలహీనతకు చికిత్స చేయడానికి పాల ఉత్పత్తులు ప్రజల మొదటి ఎంపిక. పాలు, పెరుగు మరియు చీజ్ కాల్షియం నిక్షేపాలను కలిగి ఉంటాయి. ఇవి బోలు ఎముకల వ్యాధి నుండి రక్షణ కల్పిస్తాయి మరియు పెరుగుదలకు అవసరం.

**బీన్స్, పప్పులు, ధాన్యాలు**
శాఖాహారంలో కాల్షియం అధికంగా ఉండే ఆహారాలు ఉంటాయి. పప్పుధాన్యాలు, పప్పుధాన్యాలు మరియు ధాన్యాలు జాబితాలో తర్వాతి స్థానంలో ఉన్నాయి. రాజ్మా, చిక్పీస్ మరియు కాయధాన్యాలు వంటి పప్పులలో ప్రోటీన్, కాల్షియం మరియు మెగ్నీషియం ఉన్నాయి, ఇవి ఎముకలను బలోపేతం చేస్తాయి.

**ఎముకలకు సోయా ఉత్పత్తులు**
టోఫు, సోయా మిల్క్, సోయాబీన్స్ బోలు ఎముకల వ్యాధి రాకుండా కాపాడతాయి. సోయా ఉత్పత్తులలో ప్రోటీన్ మరియు క్యాల్షియం సమతుల్యంగా ఉంటాయి. ఈ ఆహారాలన్నీ ఎముకల సాంద్రతను పెంచడంలో సహాయపడతాయి.

**కాల్షియం అధికంగా ఉండే మాంసాహారం**
గుడ్లు మరియు చేపలు కాల్షియం యొక్క మంచి వనరులు. ఎముకలకు అవసరమైన ఇతర పోషకాలు కూడా ఇందులో ఉన్నాయి. వాటిలాగే, విటమిన్ డి శరీరంలో కాల్షియం శోషణను పెంచుతుంది.





ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..




# రిలీజ్‌కు ముందు సినిమాలు చూపించం

కరణ్ జోహార్ చిత్ర నిర్మాణ సంస్థ ధర్మ ప్రొడక్షన్స్ ఒక సంచలన ప్రకటన చేసింది. ఈ శుక్రవారం తమ జిగ్రా సినిమా విడుదలవవడానికి ముందు ఫిల్మ్ క్రిటిక్స్ లేదా మీడియాకి 'జిగ్రా' ప్రీ రిలీజ్ షో వేయడం లేదని ప్రకటించారు. ఈ మేరకు కరణ్ జోహార్, ధర్మ ప్రొడక్షన్స్ సీఈవో అపూర్వ మెహతాలు లేఖ కూడా విడుదల చేశారు. ఆ లేఖలో 'ప్రియమైన మీడియా సభ్యులారా" అని సంబోధిస్తూ, "సంవత్సరాలు, దశాబ్దాలుగా మీరు ధర్మ ప్రొడక్షన్స్‌లో మాకు అండగా నిలిచారు, మా చిత్రాలకు మద్దతు ఇస్తున్నారు. మా కలలను పంచుకున్నారు. మా విజయాలను మీవిగా జరుపుకుంటున్నారు. మాపై మీ విశ్వాసం మా ప్రయాణంలో ఒక డ్రైవింగ్ ఫోర్స్. ప్రతి కవరేజ్, రివ్యూ అలాగే ఫీడ్‌బ్యాక్ మాకు అమూల్యమైనవి. అయితే చాలా చర్చల తర్వాత, మా రాబోయే చిత్రాలకు ప్రీరిలీజ్ స్క్రీనింగ్‌లను నిలిపివేయాలని మేము ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నాం. ఈ నిర్ణయానికి రావడం కష్టమే అయినప్పటికీ, ప్రీరిలీజ్ స్క్రీనింగ్‌లు ఉండనప్పటికీ, సకాలంలో రివ్యూస్ కోసం సినిమా విడుదల రోజు ప్రెస్ కోసం ప్రదర్శనలను నిర్వహిస్తామని ప్రొడక్షన్ హౌస్ స్పష్టం చేసింది. ఈ స్క్రీనింగ్‌లలో మాతో చేరడానికి మేము అన్ని మీడియా హౌస్‌ల సిబ్బందిని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాం' అని రాసుకొచ్చారు.

# అక్టోబర్ 25న పొట్టేల్ దిగుతోంది..

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేస్తున్న రూరల్ యాక్షన్ డ్రామా 'పొట్టేల్'. ఈ చిత్రంలో అజయ్ ఇంపార్టెంట్, పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన అజయ్ ఫస్ట్‌లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్‌రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'పొట్టేల్' అక్టోబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. రిలీజ్ డేట్ పోస్టర్ యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, వారి కుమార్తె ఇంటెన్స్ ఫేస్‌లతో ప్రజెంట్ చేసింది. మరో పార్ట్‌లో హీరోని గ్రామస్తులు వెంబడిస్తున్నట్లు కనిపించడం ఆసక్తికరంగా ఉంది. ఈ సినిమా పాటలు ఇప్పటికే సూపర్ హిట్ అయ్యాయి. టీజర్ స్ట్రాంగ్ బజ్‌ని క్రియేట్ చేసింది. ఈ చిత్రానికి మోనిష్ భూపతి రాజు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్, నార్ని శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్. యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరి, నోయల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.






# యుఫోరియా మూవీ గ్లింప్స్ రిలీజ్

క్రియేటివ్ డైరెక్టర్ గుణశేఖర్ రూటు మార్చాడు. ఈసారి భారీ బడ్జెట్ చిత్రాలు కాకుండా సింపుల్‌గా ఉండేలా యూత్‌కు కనెక్ట్ అయ్యే కాన్సెప్ట్ ఎంచుకున్నాడు. 'వరల్డ్ ఆఫ్ యుఫోరియా' సినిమా తెరకెక్కించాడు. ఇందులో భూమిక ప్రధాన పాత్రలో నటించగా సారా అర్జున్, నాజర్, రోహిత్, పృథ్వీరాజ్, లిఖిత కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. గ్లింప్స్‌లో డ్రగ్స్, అత్యాచారం వంటి సీరియస్ అంశాలను చూపించారు. ఈ మూవీకి కాలభైరవ సంగీతం అందించాడు. చాలా రోజుల తర్వాత హిట్ కోసం ఆరాటపడుతున్న గుణశేఖర్‌కు యుఫోరియా తిరిగి సక్సెస్‌ను ఇచ్చేట్లు కనిపిస్తోంది. నీలిమ గుణ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రవీన్ కె పోతన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నాడు.



# 'ఫ్యాషన్ పేరుతో నా శరీరాన్ని చూపించను'..

ప్రియా భవానీ శంకర్.. కళ్యాణం కమనీయం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన హీరోయిన్. తమిళంతోపాటు తెలుగులో వరుస సినిమాలు చేస్తూ ముఖ్యంగా ఫ్యామిలీ ప్రేక్షకులకు తెగ నచ్చేసింది ఈ అమ్మడు. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న ఈ హీరోయిన్.. తాజాగా తన నెక్స్ మూవీ బ్లాక్ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే గ్లామర్ రోల్స్ పోషించడంపై ఒకింత అసహనం వ్యక్తం చేసింది. తాను శరీరాన్ని ఒక వస్తువుగా భావించనని.. ప్రేక్షకులను రప్పించడం కోసం గ్లామర్‌గా కనిపించడం తనకు నచ్చదని.. అలాంటి వాటిని తానెప్పుడు అంగీకరించనని తెలిపింది. ఫ్యాషన్ పేరుతో శరీరాన్ని చూపించడం నచ్చదని తెలిపింది. కెరీర్ పరంగా ఎప్పుడైనా వెనక్కి తిరిగి చూసుకుంటే ఏ విషయంలోనూ బాధపడకూడదనుకుంటానని, అందుకు అనుగుణంగానే ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటానని తెలిపింది. నెగిటివ్ రోల్ చేయడానికీ వెనుకాడనని చెప్పుకొచ్చింది. ఎందుకంటే యాక్టింగ్ అనేది తన వవృత్తి అని.. అలాగే ఒక హీరోయిన్ గా ఫ్యాషన్ పేరుతో శరీరాన్ని ప్రమోట్ చేయలేనని చెప్పుకొచ్చింది. గతంలోనూ గ్లామర్ రోల్స్ పట్ల అసంతృప్తి వ్యక్తం చేసింది. ఫేమ్ కోసం గ్లామర్ షో చేయనని తెలిపింది.



# ఓటీటీలోకి సుహాస్ 'గొర్రె పురాణం'

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో సుహాస్ ప్రస్తుతం బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో దూసుకుపోతున్నాడు. హిట్లు, ఫ్లాపులతో ఏమాత్రం సంబంధం లేకుండా వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్నాడు. ఇటీవల ప్రసన్న వదనం మూవీతో అడియన్స్ ముందుకు వచ్చిన సుహాస్.. గత మూడు వారాల క్రితం గొర్రె పురాణం సినిమాతో థియేటర్లలో సందడి చేశాడు. రోటిన్ స్టోరీస్ కాకుండా డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ తనకంటూ ఓ ప్రత్యేక ఇమేజ్ తెచ్చుకుంటున్నాడు. డైరెక్టర్ బాబీ దర్శకత్వం వహించిన గొర్రె పురణం మూవీలో పోసాని కృష్ణమురళి, రఘు కారుమంచి కీలకపాత్రలు పోషించారు. సెప్టెంబర్ 21న విడుదలైన ఈ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చింది. టైటిల్ తోనే రిలీజ్ కు ముందు ఈ మూవీపై ఇంట్రెస్టింగ్ బజ్ నెలకొంది. కానీ థియేటర్లలోకి వచ్చాక ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. ఇప్పుడు థియేటర్లలో విడుదలైన మూడు వారాలకే ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్ చేసుకుంది. ఈ సినిమా అక్టోబర్ 10 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహాలో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని నేడు అధికారికంగా ప్రకటించారు.

నిజానికి ఈ చిత్రాన్ని త్వరలోనే స్ట్రీమింగ్ చేయనున్నామంటూ కొన్ని రోజులుగా ప్రకటించిన ఆహా..

ఇప్పుడు స్ట్రీమింగ్ కూడా ప్రకటించింది. థియేటర్లలో మిక్స్ టాక్ అందుకున్న ఈ మూవీ ఇప్పుడు ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో చూడాలి.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 882/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2523, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. Editor: Adula Thirupathi. Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657